నూతన సరుకు ఇప్పుడే వచ్చినది
మధుర, కోయంబత్తూర్, సేలం, బెంగుళూరు
చేనేత చీరెలు
మా గొప్ప తగ్గింపు ధరలతో నేడే కొనండి.
ఆఖరి రోజు 31-1-1959.
ఆర్. ఆర్. గోపాల్
పత్తర్‌గట్టి, హైదరాబాద్- (A. P.)
Phone: 4854.

సంపుటం 12 సంచిక 12 స్థాపితం 1925 రిజిస్టర్డు H నం. 46

గోలకొండపత్రిక

12—1—1959 హైదరాబాద్ సోమవారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ. 4 పేజీలు 7 నయా పైసలు

101005

కొత్తబ్లాకుల కేటాయింపుకు పరీక్ష

న్యూఢిల్లీ, జన 11: కొత్త పాంతం లేక యిప్పటి బ్లాకులలోని ప్రజలు చూపిన స్వయం సహాయంపై కొన్ని పరీక్షల అనంతరమే కొత్తగా ప్రి-ఎక్స్‌టెన్షన్ బ్లాకుల్ని కేటాయించడం లేక యిప్పటి బ్లాకుల్ని ఒకటవ స్టేజికి మార్చడం జరుగుతుందని అధికారికంగా నేడిక్కడ ప్రకటించబడింది- గ్రామంలోని పరిశుభ్రత, కంపోస్టు గుంటల సంఖ్య, సహకార సంఘాలపని, తదితర అంశాలపై పైవిషయాన్ని నిర్ణయించడం జరుగుతుంది. పరీక్ష కేగాక ప్రజలలో స్వయంసహాయం, తమపైతాము ఆధారపడాలనే భావాల్ని పెంపొందించడానికి కూడ యివి తోడ్పడగలవని పేర్కొనబడింది- కేంద్ర కమిటీ యిటీవల గైకొన్న నిర్ణయం మేరకు యీ ప్రకటన జరిగింది.

ఇండియా-పాకిస్తాన్ సఖ్యతతో మెలగే రోజు వచ్చితీరుతుంది

శ్రీ ధేబర్ రాజీనామా ఆమోదం

కొత్త అధ్యక్షుని ఎన్నిక ఫిబ్రవరి 22 న, ఫలితం ప్రకటన మార్చి 1న

అక్షయంకర్‌నగర్, జనవరి 11

అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గం యీవేళ అధ్యక్షుడు శ్రీ ధేబర్ రాజీనామాను ఆమోదించి ఆ పదవికి మరొకరు ఎన్నికయ్యేవరకూ ఉండి సంస్థను నిర్వహించవలసిందిగా కోరింది. ఫిబ్రవరి 22 న అవసరమైతే కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతాయి.

కాంగ్రెసు కార్యవర్గం నేడు శ్రీ ధేబర్ సేవలను ప్రశంసిస్తూ తీర్మానించింది.

కాంగ్రెసు అధ్యక్ష ఎన్నికకు యీ దిగువ కార్యక్రమం సిద్ధం చేయబడింది:

ఫిబ్రవరి 1 కి నామినేషన్లు చేరాలి; ఫిబ్రవరి 2 న పరిశీలన; అభ్యర్థుల పేర్ల ప్రకటన 8 వ తేదీ; నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు ఫిబ్రవరి 10; నామినేషన్‌ల నికరపు జాబితా ప్రకటన 11 వ తేదీ; అవసరమైతే ఓటింగ్ 22 వ తేదీ; 28 వ తేదీనాటికి బ్యాలెట్ పెట్టెలు ఎ-ఐ-సి-సి ఆఫీసుకు చేరాలి; ఫలితాల ప్రకటన మార్చి 1 వ తేదీ.

కాంగ్రెసు అధ్యక్ష ఎన్నికకు ప్రధాన కార్యదర్శి శ్రీ పాటిఖలీ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారు.

కాంగ్రెసు తీర్మానాలను అమలుపరచడం ఎలా?

గతరాత్రి ఇక్కడ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల అధ్యక్ష కార్యదర్శులు, కొందరు ఎం. పిలు సమావేశమై ప్లానింగ్, వ్యవసాయ వ్యవస్థలకు చెందిన కాంగ్రెసు తీర్మానాల అమలును గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ తీర్మానాల్ని అమలుపరచడంలో రాగల అనేక కష్టనష్టాలను గురించి కొందరు నిష్పాక్షికంగా తమ అభిప్రాయాలు వెల్లడించారట. కాంగ్రెసు సంస్థకు ప్రభుత్వాలకు మధ్య నిర్దుష్టమైన సహకారము ఉభయ విభాగాలు శ్రద్ధగా పనిచేయడము నూత్న వ్యవసాయ వ్యవస్థనిర్మాణానికి అవసరమని వారు తెలిపారు.

నూత్న వ్యవసాయ వ్యవస్థకై సహకారసంఘాలుపంచాయతులపైఉంచిన బాధ్యతల దృష్ట్యా మండల సంఘాలు తీవ్రంగా పని చేయాల్సిన ఆవశ్యకతను గూర్చి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ ఉద్బోధించారని తెలుస్తున్నది. అయితే పంచాయతీలు సహకార సంస్థల నిర్వహణపై ఎప్పటికప్పుడు కాంగ్రెసు కార్యకర్తలకు సాహిత్యం అందజేస్తుండాలని నిర్ణయించబడిందని కూడా తెలుస్తున్నది. గ్రామాల్లో నిజంగా పనిచేసే తీర్మానాల్ని అమలుపరిచే కార్యకర్తలకు అనువైన శిక్షణ నివ్వాలని సూచించబడింది.

జనవరి 30 నుండి ఫిబ్రవరి 4 వరకు జరిగే పదయాత్రనుగురించి కూడా కొంత చర్చ జరిగింది. ఈవిషయంలో అధీన సంఘాలకు ఎ. ఐ. సి. సి. వివరణాత్మకంగా ఒక సర్క్యులర్ పంపగలడట.

యునిసెఫ్ పాలపొడి సప్లయి వివరాలు

న్యూయార్క్, జన 11

ఐక్యరాజ్య సమితి శిశుసంక్షేమనిధి (యునిసెఫ్) అధ్యక్షుడు గత 12 సంవత్సరాలుగా వివిధ దేశాలకు దాదాపు వెయ్యి మిలియన్ పౌండ్ల పాలపొడి సప్లయి చేయబడినట్లు ప్రకటించబడింది. ఈ పాలపొడి 89 దేశాల్లోని పిల్లలకుతల్లులకు ఉపయోగించబడింది.

అన్ని దేశాలకంటె అత్యధికంగా పాలపొడి పొందిన దేశం కొరియా- 162018546 పౌన్లు. తరువాతి స్థానం భారతదేశానిది-88109100 పౌన్లు.

modern wear
NEEDS
PROFESSIONAL CARE
SEND IT TO
FASHIONS
ELECTRIC DRY-CLEANERS

సంక్రాంతి తగ్గింపు ధరల అమ్మకం
15-1-59 వరకు మాత్రమే.
త్వరపడి వినియోగించుకొనుడు.
పట్టు చీరెలు చేనేత నూలు చీరెలపై
తగ్గింపు నూటికి 6¼ మొదలు 37½ వరకు
బి. వెంకయ్య
(బెజుగం వెంకయ్య)
క్లాత్ మర్చెంట్, సికింద్రాబాద్. ఫోన్: 6848.
Laxmi & Co.

అన్నిరకముల
ఎలక్ట్రిక్ మోటార్లు
వివిధములైన
హార్స్ పవర్లలో

చందూలాల్ టి. పారిఖ్
ప్రయివేట్ లిమిటెడ్.
సికింద్రాబాద్ – నిజామాబాద్ – వరంగల్.

ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన: 64 వ కాంగ్రెసు మహాసభ పరిసమాప్తి

అంతర్జాతీయ వ్యవహారాలు, వ్యవసాయ వ్యవస్థపై తీర్మానాల ఏకగ్రీవామోదం

శ్రీ ధేబర్ సేవలకు జోహార్లు

అక్షయంకర్‌నగర్, జనవరి 11

భారతప్రభుత్వ విదేశాంగ విధానం సరియైనదనే విశ్వాసాన్ని ప్రకటించి, నూతన వ్యవసాయవ్యవస్థ ప్రతిపాదనను ఆమోదించిన తరువాత భారత జాతీయ కాంగ్రెసు 64వ మహాసభ నేటి మధ్యాహ్నం 12-30 గంటలకు ముగిసింది.

త్వరలో పదవీ విరమణ చేయనున్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ సేవలకు ప్రధాని నెహ్రూ తదితరులు జోహార్లు అర్పించారు.

వచ్చే కాంగ్రెసు మహాసభకు పశ్చిమ బెంగాల్, మైసూరు పి. సి. సి. లనుండి ఆహ్వానాలు వచ్చినవనీ, అవి వర్కింగ్ కమిటీ నిర్ణయానికి పంపబడుతాయనీ శ్రీ ధేబర్ ప్రకటించారు.

అంతర్జాతీయ వ్యవహారాల తీర్మానంపై జరిగిన చర్చలో చాలమంది సభ్యులు ఇండో-పాక్ సరిహద్దు సంఘటనలపట్ల ఆందోళనను వ్యక్తపరిచారు.

ఇండో – పాకిస్తాన్ లేక ప్రపంచ సంబంధాల విషయంలో బెదిరింపులు, నవాలులపట్ల ప్రధాని నెహ్రూ తన విచారాన్ని వెలిబుచ్చారు. ఇండోనేషియా, పాకిస్థాన్ ప్రజలు ఒకరి నొకరు విదేశీయులుగా పరిగణించుకొనరని నెహ్రూ అన్నారు రెండు ప్రత్యేకమైన స్వతంత్ర దేశాలుగా, ఇండియా-పాకిస్థాన్‌లు సఖ్యతతో మెలిగే రోజువచ్చితీరుతుందని నెహ్రూ ప్రకటించారు.

పాకిస్థాన్‌పట్ల గట్టిగావ్యవహరించాలనే వారి సూచనను శ్రీ నెహ్రూ ఖండించారు. పాత తగవులున్నా అవి కాలగమనంలో అంతరించగలవనీ, ఒకరిపట్ల ఒకరికి స్నేహభావం సఖ్యత ఏర్పడగలవనీ నెహ్రూ ఆశించారు.

కామన్వెల్తులో ఇండియా సభ్యత్వాన్ని నెహ్రూ గట్టిగా బలపరుస్తూ దానివలన శాంతి సాధనకు, ప్రపంచ వ్యవహారాలలో అంతర్జాతీయ ప్రభావం చేయడానికీ దోహదం జరుగుతుందన్నారు. కామన్వెల్తు గొప్ప పనులుచేయగల సంస్థ అన్నారు.

గోవా భారతదేశ అంతర్భాగమనీ, అది మనకు రాక తప్పదనీ నెహ్రూ అన్నారు. భారతదేశ విదేశాంగ విధానానికి వ్యతిరేకంగా యీ విషయంలో ఎట్టి చర్యనూ గైకొనరాదన్నారు.

కొందరు ప్రసంగించిన తరువాత చర్చలో జోక్యం కల్గించుకొన్న శ్రీ నెహ్రూ పాకిస్థాన్ ప్రభుత్వముతో గాక, ప్రజలతో సంబంధము పెట్టుకోవాలనే ఒక సభ్యుని సూచన సమాదరకరమైనదన్నారు.

నెహ్రూ ప్రసంగానంతరం తూర్పు సరిహద్దులో చిన్న ఎత్తున పాకిస్థాన్ దురాక్రమణల్ని నిరసించే ప్రకటనను తీర్మానంలో చేర్చాలనే సవరణ ఉపసంహరించుకోబడింది. కామన్వెల్తు ప్రస్తావనను తొలగించాలనే సవరణ కూడ ఉపసంహరించుకోబడింది.

కేంద్ర రైల్వే మంత్రి శ్రీ జగజ్జీవన రామ్ అంతర్జాతీయ వ్యవహారాల తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ప్రకూటమిలోనూ చేరక, వర్తిత సమస్యనూ స్వతంత్ర ధోరణిలో పరిశీలించే భారతదేశ విదేశాంగ విధానం ప్రపంచ యుద్ధాన్ని నివారించడంలో యింత వరకూ విజయాన్నే సాధించినదని అన్నారు. ప్రధాని నెహ్రూ గొంతు ప్రపంచ వ్యవహారాలపై ప్రభావాన్ని వేస్తుందనీ, భారతదేశ గౌరవం దినదినం పెరుగుతున్నదనీ ఆయనన్నారు.

కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె సేన్, శ్రీ ప్రబోధ్‌చంద్ర [పంజాబ్] శ్రీ జగదీశ్ నారాయణ్ [బిహార్] బి. ఎస్. యాత్నిక్ [బొంబాయి], ఎస్. కె. మిట్టల్, [పంజాబ్], రాజగోపాల్ [కేరళ], హోమీతలెయర్కన్ [బొంబాయి] ప్రభృతులు తీర్మానంపై ప్రసంగించారు. నెహ్రూ జోక్యం అనంతరం జగజ్జీవనరాం చర్చకు సమాధానం చెప్పారు. సవరణలు ఉపసంహరించుకోబడటంతో తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

వ్యవసాయ వ్యవస్థ తీర్మానం

వ్యవసాయ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని జోరే తీర్మానంపై నిన్న మిగిలిపోయిన చర్చ నేడు కొనసాగించబడి, పరిమితుల నిర్ణయానంతరం పంచాయితీలకు స్వాధీనం చేయబడే మిగులు భూమి నిర్వహణకు ఏర్పాటయ్యే సహకార సంఘాల వ్యవస్థకు సంబంధించిన సవరణతోబాటు తీర్మానం ఆమోదించబడింది. సహకార సంఘాలలో సన్నకారు రైతులు, భూములులేని కూలీలు ఉండాలని తీర్మానంలో పేర్కొనబడింది. సవరణ ప్రకారం అందు భూములు లేని కూలీలే ఉంటారు. నిన్న ప్రధాని నెహ్రూ యీసూచన చేశారు.

పట్టణ ఆదాయంపై కూడా రిమితిని నిర్ణయించాలని కర్పలో సూచించబడింది. తీర్మాన ప్రతిపాదకుడైన హోం మంత్రి శ్రీ పంత్ ఆ సూచనను నిరాకరిస్తూ తీర్మానం వ్యవసాయ ఆదాయంపై పరిమితిని నిర్ణయించడానికి ఉద్దేశించబడలేదనీ, రైతులు తమ వంటను ఎన్నిరెట్లయినా ఎక్కువ చేసుకోవచ్చుననీ, అసలు తీర్మాన ఆశయమే అధికోత్పత్తి అనీ అన్నారు.

ఈ తీర్మానంపై జరిగిన చర్చలో శ్రీయుతులు దర్యా సింగ్ (పంజాబ్), ఎం భక్తవత్సలం (మద్రాసు). తుల్సీదాస్ జాధవ్ (బొంబాయి) సాహెబ్ అలీ (ఆంధ్ర), రాం సాహే తివారీ, శ్రీమతులు శారదా భార్గవ (రాజస్థాన్), రామా గుప్తె (బొంబాయి), టి లక్ష్మీకాంతమ్మ (ఆంధ్రప్రదేశ్) ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ ధేబర్‌కు జోహార్లు

కాంగ్రెసు మహాసభ ముగించబడే ముందు త్వరలో పదవీ విరమణ గావించనున్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ గత ఐదు సంవత్సరాలుగా కాంగ్రెసుకు చేసిన సేవకు ప్రధాని నెహ్రూ జోహార్లు అర్పించారు. త్వరలో ప్రొత్త అధ్యక్షుడు ఎన్నుకోబడుతాడనీ, అతని నాయకత్వాన మనమంతా పురోగమించాలని నెహ్రూ అన్నారు.

శ్రీ ధేబర్ కృషి కాంగ్రెసు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని నెహ్రూ అన్నారు. ధేబర్ గుణగణాలను,బొంబాయి ముఖ్యమంత్రి వై బి చ్యవన్ ఏర్పాట్లనూ, సేవాదళ వాలంటీర్లనూకూడ నెహ్రూ ప్రశంసిస్తూ, చరిత్రాత్మకమైన యీమహాసభపట్ల వారు ఎంతో శ్రద్ధగైకొన్నారన్నారు.

శ్రీ చ్యవన్, హెచ్. సి. దాసప్ప (మైసూరు)కూడ ధేబర్‌కు జోహార్లు అర్పించారు.

శ్రీ ధేబర్ సమాధానంచెబుతూ అంతా ఒక సంస్థ పైనికులమనీ, మన సర్దార్ పండిట్ నెహ్రూ మన అగ్రసోదరుడనీ అన్నారు గాంధీజీ అస్తమయంతో మొత్తం భారం, మనకు మార్గదర్శకత్వం వహించే బాధ్యత నెహ్రూజీపై పడినవి ఆయన మన వెనుక ఉన్నందున మనకుశక్తివస్తుంది.

తన ప్రసంగాన్ని ముగించి, తన స్థానానికి వెళ్లేముందు శ్రీ ధేబర్ నెహ్రూ, పంత్, లాల్ బహదూర్ శాస్త్రిలవద్దకువెళ్ళి వారిని ఆలింగనం చేసుకొన్నారు. "జనగణమణ"తో కాంగ్రెసు మహాసభ ముగించబడింది.

జర్మనీతో శాంతి సంధి

రెండు నెలలలో సమావేశం జరగాలని రష్యా ప్రతిపాదన

మాస్కో, జన 11

జర్మనీతో శాంతి సంధి కుదుర్చుకొనేందుకై రెండు నెలలలోగా పాశ్చాత్య పాశ్చాత్య రాజ్యాల సమావేశం జరగాలంటూ రష్యా ఒక ప్రతిపాదన తెచ్చింది. ముసాయిదా సంధి ప్రతుల్నికూడా రష్యా అగ్రరాజ్యాల ప్రతినిధులకు అందజేసింది.

సమాలోచనలుసంప్రదింపులద్వారా బెర్లిన్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకై రష్యా యీ సమావేశం వార్సాలోగాని ప్రేగ్‌లోగాని జరగాలని సూచించింది కూడా.

జర్మనీకి ఎదురుగా యుద్ధంలో పాల్గొన్న రాజ్యాల రాయబారులకు బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికాల రాయబారులకు రష్యా ప్రతిపాదనను రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రీగ్రోమికో అందజేశాడు.

ఫ్రెంచి విదేశాంగమంత్రి ఎం- మారిస్ కౌవేడి మార్విల్ గతరాత్రి కొత్త రష్యన్ ప్రతిపాదన (బెర్లిన్ సమస్యమీద గూర్చి ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ ఎట్టి నిబంధనలూ పెట్టకుండా ఉంటే జర్మనీ ఏకీకరణను, శాంతి సంధి ఏర్పాటును గూర్చి రష్యాతో తాము చర్చించడానికి సిద్ధమేనని చెప్పాడు-

ట్రిస్టీ. ఇండియాల మధ్య నౌకా వ్యాపారం

ట్రిస్టీ, జన 11

ట్రిస్టీ- భారతదేశాల మధ్య కొత్తగా నౌకావ్యాపార ప్రయాణాలకు నిన్న స్కిందియా నావిగేషన్ కంపెనీ (బొంబాయి) ప్రారంభోత్సవం జరిపింది. రెండేసి నెలలకొక సారి జలవిహారనౌకమరో రెండు నౌకలు ట్రిస్టీకి వచ్చివెళుతాయి.

నలుగురు "కాంగ్రెసు ప్రతినిధుల" అరెస్టు

అక్షయంకర్‌నగర్, జన 11

కాంగ్రెసు మహాసభకు విచ్చేసిన మహారాష్ట్ర కాంగ్రెస్ "ప్రతినిధులు"నల్గురు నిన్నవర్తి నిధుల శిబిరంలో పోలీసులచే అరెస్టు చేయబడడం కొంత సంచలనం కల్గించినది. ఈ అరెస్టయినవారిలో ఒకరు విఖ్యాత నేరస్తుడు, తేబు దొంగల ముఠాకు వాయకుడు!

వీరెలాగో "ప్రతినిధులు"గా బాడ్జీలు సంపాదించి, మహారాష్ట్ర కాంగ్రెసువారి శిబిరంలో చేరారు. ఈ అరెస్టు వార్త విని ప్రతివారూ తమ తమ వస్తువులు చూసుకుంటే- అన్నీ సరిగా ఎలా ఉంటాయి కనుక- కొన్ని నష్టపోయినట్లు తెలుసుకోగలిగారు.

బొంబాయి రాష్ట్ర విభజన

గోవా పీపుల్స్ పార్టీ సమర్థన

బొంబాయి, జన 11

మహారాష్ట్ర, గుజరాత్ ప్రజల ఆందోళనను బలపరుస్తూ తక్షణమే ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని విభజించాల్సిందని కోరుతూ గోవా పీపుల్స్ పార్టీ నిన్న కొక తీర్మానం చేసింది.

రెండు దినాలుగా ఇక్కడ గోవా పీపుల్స్ పార్టీ సమావేశాలు ప్రముఖ గోవా నాయకుడు శ్రీ డి. కాకోర్కర్ అధ్యక్షతన జరిగాయి.

గోవా సమస్య పరిష్కారానికి భారత ప్రభుత్వం ఏమైనా చేసినా, చేయకపోయినా సరే తమ ఉద్యమాన్ని గోవాన్లు కొనసాగించాలని శ్రీ కాకోర్కర్ ఉద్బోధించారు.

కాశ్మీర్‌ను ఆశిస్తే నిరాశ తప్పదు

"మీ గోత్రాలు మాకు తెలియక పోలేదు" అని అయూబ్ ఖాన్‌కు బక్షి హితబోధ

అక్షయంకర్‌నగర్, జన 11

కాశ్మీర్ భవిష్యత్తును గురించి అది పాకిస్థాన్‌కు వశమౌతుందని ఏమైనా ఆశలు పెట్టుకొన్నట్లయితే మునుపటి పాక్ అధినేతలవలె మీరుకూడా నిరాశాపరులు కావలసి రాగలదని కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహ్మద్ పాకిస్థాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్‌కు ఒక హెచ్చరిక చేశారు.

64వ కాంగ్రెసు మహాసభ వేదిక నుండి ప్రసంగిస్తూ బక్షీగులాంమహ్మద్ ఇండియాతో సంలీనమైన కాశ్మీర్ నిర్ణయం తిరుగులేనిదన్నారు. బొంబాయి, మద్రాసు, పశ్చిమబెంగాల్‌లవలె కాశ్మీర్ కూడా భారతాంతర్భాగమని ఆయన అన్నారు.

కాశ్మీర్-కాలువ నీటి వివాదాలు పరిష్కారం కాకపోతే వేరే పద్ధతుల్ని అనుసరించాల్సి రాగలదని యీమధ్య అయూబ్ ఖాన్ కావించిన ప్రకటనను ప్రస్తావించి బక్షీ గులాంమహ్మద్ "మీ గోత్రాలు మాకు, మా గోత్రాలు మీకు బాగా తెలుసు. మీ భాష కూడా మాకు తెలుసు. ఎప్పటికీ కాశ్మీర్ భారతదేశంలోనే ఉంటుందని మనస్సు గట్టి చేసుకొండి. కాశ్మీరును పొందుతామన్న ఆశను వదులుకొండి" అనిఅయూబ్ ఖాన్‌నుఉద్దేశించి అన్నారు.

కాశ్మీరు ఒక సాధారణ ప్రాంతం కాదు, సిద్ధాంతాలకోసం పోరాటము పొగిన కురుక్షేత్రం అని బక్షీ పేర్కొన్నారు. అయూబ్‌ఖాన్ బెదిరింపులు మాకు కొత్త కాదంటూ బక్షీ గులాం మహ్మద్ ఇన్నాళ్ళు అంతర్జాతీయ రంగంలో పాకిస్థాన్ కావిస్తూవచ్చిన ప్రకటనలను ఎరుగనివారెవరూ లేరనీ, కాశ్మీర్-కాలువ నీరు అంత ప్రధాన విషయాలైతే ఇన్నాళ్ళు అని లేకుండా పాకిస్థాన్ ఎలా మనగలిగింది అని ప్రశ్నించారు. ఈసుధ్య పాకిస్థాన్‌లో పంటలు బ్రహ్మాండంగా పండాయన్నారు. ఐతే కాశ్మీర్ కాలువ నీరులేకుండానే పంటలు పండాయికదా.మరి పాకిస్థాన్ వాదనలోని పసకు యీ బ్రహ్మాండమైన పంటల వార్తకు ఎక్కడా పొంతన కుదరదే అని బక్షీ అనగా అందరూ హర్షం ప్రకటించారు.

కుటుంబ నియంత్రణ పోస్టర్ల పోటీ

హైదరాబాద్, జనవరి 11

ఆంధ్రప్రదేశ్ కుటుంబ నియంత్రణ సంస్థవారు యీ నెల 24 వ తేదీన తోపులబట్టీలోని ప్రభుత్వ లలిత కళల కళాశాలలో పోస్టర్ల పోటీ నిర్వహిస్తారు. పోటీలో పాల్గొనేందుకు ప్రవేశ రుసుము రు. 1. ఐదురంగుల కన్న ఎక్కువ వాడరాదు. పోస్టర్ సైజు 20×30 అంగుళాలు, కాగితం అభ్యర్థులే తెచ్చుకోవాలి. అదే సాయింత్రం 5 గంటల్లోగా పోస్టర్ తయారుచేసి కళాశాల ప్రిన్సిపాల్‌కు ఇవ్వాలి. ఉత్తమమైన వాటికి రు. 35 చొప్పున రెండు బహుమతులు ఇవ్వబడుతాయి.

మండల్ సంఘాలను పటిష్ఠం చేయాలి

కాంగ్రెస్ వాదులకు ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

అక్షయంకర్‌నగర్, జన 11

ప్రధాని నెహ్రూ నేడిక్కడ 64 వ కాంగ్రెసు మహాసభ ప్రతినిధులు, ఐదు రాష్ట్రాల మండల కాంగ్రెసు అధ్యక్షుల సమావేశంలో ప్రసంగిస్తూ మండల కాంగ్రెసు సంఘాల్ని పటిష్ఠం చేయవలసిందిగా కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తి చేశారు. దేశంలో సాంఘికంగా మార్పులు తేవడానికి యివి తగి ఉన్నవన్నారు.

కాంగ్రెసుఅధ్యక్షుడుగా శ్రీధేబర్ మరేమిచేసినా, మండల కాంగ్రెసుసంఘాలస్థాపనకు ఆయన చేసినకృషి అతి ముఖ్యమైనదనీ. అది విప్లవాత్మకమైనచర్యా కాదా అనే అంశం మండల స్థాయిలోజరిగేకృషిపైనే ఆధారపడి ఉంటుందనీ నెహ్రూ అన్నారు. శ్రీ ధేబర్ కాంగ్రెసు సంస్థకు పట్టిన వ్యాధిని కనుగొన్నందున దానికి యీ విధంగా మందును కనిపెట్టారు. మండల సంఘాలు, పదయాత్రలు గ్రామీణ ప్రాంతాల ప్రజలతోనన్ని హితత్వాన్ని పెంపొందించుకోడానికి బాగా ఉపకరిస్తాయన్నారు.

కాంగ్రెసులో పదవులను ఒకటరం కంటె ఎక్కువ ఎవరూ ఆక్రమించి ఉండరాదనే హైదరాబాద్ ఎ-ఐ-సి-సి నిర్ణయం ధేబర్‌కు నష్టాన్ని తెచ్చినదని నవ్వుతూ నెహ్రూ అన్నారు.

చర్చ సందర్భంలో నాగపూర్ కాంతీర్మానాల అమలుకు, ప్రదేశ్, జిల్లా కమిటీలలో సహకారానికి మండల్ స్థాయిలో కార్యకర్తలకు శిక్షణ యివ్వాలని మండల సంఘాల అధ్యక్షులు సూచించారు. శాసన సభ్యులు అంత శ్రద్ధ గైకొనడంలేదని, పదయాత్రలలో పాల్గొనడంలేదనీ కొందరన్నారు.

శిక్షణ విషయమై తగు చర్యలు గైకొనబడుతాయని ధేబర్ అన్నారు. సోషలిస్టు వ్యవస్థ సమాజ నిర్మాణానికై కాంగ్రెసును బలపర్చాలని ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ విజ్ఞప్తి చేశారు.

మహిళల అభివృద్ధి

ప్రధాని నెహ్రూ నేడిక్కడ కాంగ్రెసు మహిళా విభాగమేర్పాటు చేసిన స్త్రీల సభలో ప్రసంగిస్తూ భారత దేశాభ్యున్నతి సాధనకు స్త్రీల అభివృద్ధి అత్యవసరమన్నారు- ఈ అభివృద్ధికి స్త్రీలు చాలవరకూ తమ కాళ్ళపైనే ఆధారపడి పని చేయాలి. శిశువుపై తల్లి ప్రభావం చాల ఉంటుంది. అందువలన స్త్రీలు పురోగమించి సమాజంలో సముచిత స్థానమును పొందటం చాల అవసరం.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ ప్రసంగిస్తూ యువతరాన్ని తీర్చిదిద్దటంలో స్త్రీల బాధ్యతను జ్ఞాపకం చేశారు. శ్రీ వై. బి. చ్యవన్ కూడా ప్రసంగించారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీమతి ఇందిరాగాంధీ నాగపూర్ కాంగ్రెసు సూచించిన. ఆర్థిక, సాంఘికాభివృద్ధి కార్యక్రమం స్త్రీల పురోభివృద్ధికి పూర్తిగా అవకాశమిస్తున్నదన్నారు. ప్రతిగృహిణీ సేవింగ్స్ సర్టిఫికెట్లు కొనాలన్నారు. శ్రీమతి గోపీశాబాయి కన్నంవార్ ప్రధాని, తదితర వాయకులకు స్వాగతమిచ్చారు.

తండ్రికి కుమార్తె ఆదేశం

అక్షయంకర్ నగర్, జన 11

నేడిక్కడ జరిగిన స్త్రీల సభలో రేనిమిషాలపాటే మాట్లాడుమని ప్రధానినెహ్రూను, సభకు అధ్యక్షత వహించిన ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీ ఆదేశించినది.

కాని మరో ఐదు నిమిషాలు మాట్లాడిన నెహ్రూ కామతరుచు ఎక్కువగా మాట్లాడతానే విషయం నిజమేనని- మొత్తం సమయమంతా తానే తీసుకోవచ్చునని భావించి ఆమె ఇలా ఆదేశించినదనీ అన్నారు.

పదయాత్ర వీలుకాదు

నేడిక్కడ మండల్ కాంగ్రెసు అధ్యక్షుల సభలో నెహ్రూ ప్రసంగిస్తూ తాను "పదయాత్ర" చేయ ప్రయత్నించినా అంతగా వీలుపడటం లేదన్నారు.

అంతకుముందు ప్రదర్శనం చూడడానికి వెడితే చాలమంది చుట్టుముట్టారనీ, కష్టం మీద తిరిగి రాగలిగాననీ అన్నారు- "నాకూడ అధమం 50 మంది పోలీసులుంటారు- దీనికి హోం మంత్రే బాధ్యుడు" అని ఆయనన్నారు-

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం, హైదరాబాద్.
ఆంధ్ర ప్రదేశ్ నాట్యసంఘం వారు
నేడు 12-1-59 న సాయింత్రం 6-30 లకు సమర్పించు
భరతనాట్యం, రామదాసు నాటకం,
"తుఫాను"
నెల్లూరు హరిజన బాలికల వసతిగృహం, రినైసాన్స్ ఆర్టిస్ట్స్ వారిచే
ప్రవేశరుసుము: రు. 3. 2. 1.
రేపు 13-1-59 నాడు మధ్యాహ్నం 3-30 నుండి రాత్రి 9 వరకు
ఆంధ్రప్రదేశ్ హిందూస్థానీ ఏకాంకికల పోటీలు.
ప్రవేశరుసుము: రు. 1, 50 న. పై, 25 న. పై.
టికెట్లు ఎగ్జిబిషన్ థియేటర్ వద్ద దొరుకును. (ఫోన్: నెం. 5625)

సంక్రాంతికి ప్రత్యేక స్టాకు

హాప్కిన్ సంస్థకు 3 లక్షల కేంద్ర విరాళం

వజ్రోత్సవాలకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం: బొంబాయి ప్రభుత్వంచే ప్రత్యేకనిధి ఏర్పాటు

బొంబాయి, జనవరి 11

వివిధ శాస్త్రీయ రంగాలలో పరిశోధనలు సాగిస్తున్న విశ్వ శాస్త్రజ్ఞులందరూ తమ విజ్ఞానాన్ని విజయాన్ని క్రోడీకరించి మానవజాత్యభ్యుదయానికి వినియోగిస్తారనీ వినాశన ప్రయోజనాలను నిషేధిస్తారనీ డా॥ రాజేంద్రప్రసాద్ నిన్న హాప్కిన్స్ ఇన్‌స్టిట్యూట్ వజ్రోత్సవాల్ని ప్రారంభిస్తూ ఆశించారు.

హాప్కిన్స్ ఇన్‌స్టిట్యూట్ పోషకులలో ఒకరగు బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ అధ్యక్షత వహించారు. హాప్కిన్స్ సంస్థను విద్యున్మాలా మండితం కావిస్తూ మీట నొక్కడం ద్వారా రాష్ట్రపతి నిన్న వజ్రోత్సవాల్ని ప్రారంభించారు. రాష్ట్రపతి ప్రసంగించబోతుండగా ప్రేక్షకసముదాయం వెనుకనుండి 60 బెలూన్లు ఎగురవేయబడ్డాయి. వాటిని తిలకిస్తూ కాస్సేపు డా॥ ప్రసాద్ తన ప్రసంగాన్ని ఆపారు.

ఏ విభాగానికి చెందిన విజ్ఞానమయినప్పటికీ అది విశ్వజనీనం కావలసిందే నని డా॥ ప్రసాద్ ఉద్ఘాటించారు. శాస్త్రీయ పరిశోధనలవల్ల మానవుని బాధామయజీవితంలోని చీకట్లుపోయి వెలుగు సౌఖ్యాలు అవరించడమే అవసరమని రాష్ట్రపతి పేర్కొన్నారు.

హాప్కిన్ సంస్థ వజ్రోత్సవాల్లో నిన్న పలువురు శాస్త్రజ్ఞులేకాక ఢిల్లీనుండి నిన్ననే వచ్చిన కేంద్రారోగ్య మంత్రి డా॥ కర్మార్కర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాప్కిన్ సంస్థ విస్తరణకు కేంద్రప్రభుత్వం 8 లక్షలు విరాళమిస్తున్నట్లు ప్రకటింపబడింది. ఇంతేకాక బొంబాయి ప్రభుత్వం కూడా సంస్థ అభివృద్ధికోసం ప్రత్యేకనిధి ఏర్పాటునకూ, హాప్కిన్స్ సంస్థ ఉత్పత్తుల విభాగంలో వచ్చే లాభాల్లో సగభాగం విడిగా కేటాయింపునకు తలపెట్టింది. ఈ విధముగా ఏటా 8 లక్షలు అదనంగా యీ సంస్థకు లభించగలదు. డా॥ డబ్ల్యు. హెచ్. హాప్కిన్స్ యీ సంస్థను స్థాపించారు.

ఈ వజ్రోత్సవాలకు భారతదేశం నుండి వందమంది ఇతర దేశాలనుండి 24 గురు ప్రతినిధులు హాజరయ్యారు. వీరంతా వేదికమీద నేమప్లేట్లు అమర్చారు. వీరిని స్వాగత సమితి సభ్యుడు డా॥ ఎ.వి. బాలిగా పరిచయం చేశారు. దాదాపు 250 మంది ప్రముఖులనుండి శుభసందేశాలందాయి.

డా॥ హాప్కిన్‌ను డా॥ ప్రసాద్ బహూకరించారు.

బొంబాయి ఆరోగ్యమంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నంవార్ స్వాగతోపన్యాసమిచ్చారు. సంస్థ కార్యవర్గం అధ్యక్షుడు బొంబాయి ఆర్థికమంత్రి డా॥ జీవరాజ్ మెహతా కూడా ప్రసంగించారు.

రాష్ట్రపతి డా॥ ప్రసాద్ నిన్న ట్రాంబేలోని అణుశక్తి ఉత్పాదక సంస్థను సందర్శించారు. బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ, బొంబాయి కార్మికమంత్రి శ్రీ శాంతిలాల్ షా ఆయనవెంట ఉన్నారు. 2400 ఎకరాల మేరలోగల యీ సంస్థలో ఆయన 80 నిముషాలు గడిపారు.

అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు డా॥ హెచ్.జె. భాభా రాష్ట్రపతికి వివరాలన్నీ తెలియజేశారు.

క్యూబా ప్రభుత్వ పరిగణన

మాస్కో, జన 11

తాత్కాలిక క్యూబా ప్రభుత్వాన్ని రష్యా ప్రభుత్వం పరిగణించినట్లు అధికార వార్తా సంస్థ టాస్ ప్రకటించింది.

యుగోస్లావియా కూడా క్యూబా ప్రభుత్వాన్ని పరిగణించ నిశ్చయించినట్లు ఆదేశపు వార్తాసంస్థ తానే జుగ్ ప్రకటించింది.

...—

ఐరోపా- ఇండియాల్లో ఐక్ పర్యటన

న్యూయార్క్, జన 11

ఈయేడాది అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ఐరోపా, భారతదేశాల పర్యటనలకు వెళ్ళాలని తలపెడుతున్నదీలేనిదీ వైట్‌హౌస్ వర్గాలు చెప్పనిరాకరించాయి.

ఐక్ ఐరోపా- ఇండియా పర్యటనకు బయలుదేరతాడన్న ఒకవార్తపై అవగాహనలు వ్యాఖ్యానిస్తూ అటువంటి తలపు ఏమీ యీ యేడాది ఉన్నట్లు తెలియరాలేదన్నారు.

...—

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి

21వ తేదీ ఉదయం కారులో బయలుదేరి నేలకొండపల్లి, ఖమ్మం, మధిర, కల్లూరు, దమ్మపేట, అశ్వారావుపేట, తిరువూరు, జగ్గయ్యపేట, విస్సన్నపేట, నూజివీడు, విజయవాడ ప్రాంతాలు పర్యటించి 24వ తేదీ ఉదయం హైదరాబాదు వస్తారు.

కోడంగల్ తాలూకాకు అభివృద్ధిబ్లాకు నిరాకరణ

జిల్లా ప్లానింగ్ కమిటీలో రాజకీయాలు!

మహబూబునగర్, జన 11

కొల్లాపూరములో గత డిసెంబరు నెల ఆఖరువారములో జరిగిన మహబూబునగరం జిల్లా ప్లానింగు కమిటి సమావేశము రాజకీయ వాదులముఖాతత్వపు ధోరణిలో నడచినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతము జిల్లా మొత్తములో ఆరుతాలూకాలలో మాత్రమే అభివృద్ధి కార్యక్రమము నడుస్తున్నది. కొన్ని తాలూకాలలో రెండు బ్లాకులు కలవు. ఈ సమావేశములో బ్లాకులు లేని తాలూకా సమగూర్చి ఆలోచించవందర్భంలో కొడంగల్ తాలూకా పట్నులు తమకు బ్లాకు అవసరమని ప్రతిపాదించగా వారి ప్రతిపాదన నిరాకరింపబడి, గద్వాలకు మరోబ్లాకు ఇవ్వబడినదట. మఖ్తల్ తాలూకాకు ఒకబ్లాకు అచ్చంపేటకు ఒకబ్లాకు ఈ విధముగా మూడుబ్లాకుల ఏర్పాటు జరిగినది. గద్వాల తాలూకాలో బ్లాకు ఉన్నప్పటికీ రెండవబ్లాకు మంజూరీ కావటము కొడంగల్ వారి ప్రతిపాదన నిరాకరింపబడటము మొదలగు విషయములు గమనించిన వారు ఇదంతారాజకీయముఖాతత్వపుధోరణి అని వ్యాఖ్యానిస్తున్నారు.

తుమధ్య ప్లానింగు కమిటి సమావేశాలు తాలూకా కేంద్రములలో జరుపుటకై నిర్ణయింపబడినట్లు తెలిసినది- అందువల్ల ప్రభుత్వ అధికార్లకు యితరసభ్యులకు టి. ఎ. బిల్లురూపములో డబ్బు అధికముగా వ్యయముగా వింపబడుచున్నదని కొందరు అభిప్రాయపడుచున్నారు. అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమములను గ్రామీణప్రజలు గుర్తించుటకై ఏదయినా బ్లాకుగ్రామాలలో ఈసమావేశాలు గావించిన బాగుండునని పలువురు సూచించారు.

.....

కృత్రిమ తోకచుక్క- ఛాయాచిత్రాలు

మాస్కో, జన 11

సోవియట్ కాస్మిక్ రాకెట్ రోదసిలోకి వదిలిన ఒక కృత్రిమ తోకచుక్కను- సోడియమ్ మబ్బును- సోవియట్ ఖగోళశాస్త్రజ్ఞులు జయప్రదంగా పరిశీలనలు జరిపారు. సోవియటు శాస్త్రవిజ్ఞాన పరిషత్తుకుచెందిన ఖగోళ శాస్త్ర సంఘ ఉపాధ్యక్షుడు ఆచార్య బోరిస్ కుకార్కిన్ యీ విషయం టాస్ విలేఖరికి తెలియజేశారు.

బాక్టీరియాలోని తిబిలిసీ, అబాస్తుమనీ పరిశోధనాలయాలలోనూ, కిస్లోవోడ్‌స్క్‌లోని పరిశోధనా కేంద్రంలోనూ యీ కృత్రిమ తోకచుక్కకు స్పష్టమైన ఫోటోలు తీయబడ్డాయి.

మూగూరు బ్లాకు

రాజమండ్రి, జన 10

తూర్పుగోదావరిజిల్లా మూగూరు స్పెషల్ బ్లాకుకు జనవరి 7వ తేదీన శ్రీ రాజా రాఘవరాజు ఎర్రమరాజు ప్రారంభోత్సవం చేశారు- వ్యవసాయ ప్రదర్శనాన్ని భద్రాచలంలోని అసిస్టెంటు ఏజెంటు శ్రీ సూర్యనారాయణగారు ప్రారంభించారు.

...—

నల్గొండ పట్టణాభివృద్ధి సంఘం

నల్లగొండ, జన 11

నల్లగొండజిల్లా కాంగ్రెసు కమిటి కార్యదర్శి శ్రీ వరకాంతం రామలింగారెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెసు కమిటి కార్యాలయంలో నల్లగొండ జిల్లా పట్టణ అభివృద్ధి సంఘ కార్యవర్గ ఎన్నికలు 4వ తేదీన జరిగెను. ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరి.

కె: ఇంద్రారెడ్డి (అధ్యక్షులు), రాజలింగం [కార్యదర్శి], జహీద్ పారీఖ [ఉపకార్యదర్శి]. టి. వెంకట నారాయణ, చిలుకల శ్రీరాములు చింతబయ్యన్న, మన్నెమల్లయ్య, డాక్టరు సుదర్శన్ రావు [కార్యవర్గ సభ్యులు].

లేఖావళి

గిల్డుఆఫ్ సినీ యాక్టర్సు వారి పోటీలు

ఆర్యా!

"గిల్డుఆఫ్ సినీ యాక్టర్సు" ఆధ్వర్యాన సంగీత నృత్యనాటక పోటీలు జనవరి 9న ప్రారంభమైనవి. ఈ పోటీలు నెలకొల్పి ఉత్సాహవంతులయిన గాయకులను, నటకులనూ, మరింత ఉత్సాహవంతుబుగా చేయగలిగినందుకు ఈ సంస్థవారు అభినందనీయులు కాని శాస్త్రీయత్తున జరుగవలసిన ఈ కార్యక్రమం అతిసామాన్యంగా అతి అసహజంగా జరగటం శోచనీయం. ఎక్కడికక్కడే సమన్వయం కుదురలేదు. ముఖ్యంగా ప్రేక్షకులకూ నటకులకూ సమన్వయం అసలే కుదురలేదు. ఒక నాటకంగాని, సంగీతంగాని రక్తికట్టాలంటే అవసరాంశాలలో ముఖ్యం ప్రేక్షకులు దాదాపు రెండువేల మందిని పొందువరచగలిగినగాంధీ భవన్‌లో మచ్చుకు వందమంది లేని ప్రేక్షకులతో ఈ పోటీలు జరుగటం ఆశ్చర్యంతో పాటు విషాదం కలిగిస్తుంది. స్టేజిమీది ఒకనటకుడు ఉత్సాహవంతుడు కావాలంటే అతడి హావభావాలు గ్రహించి అతనిని ఉత్తేజపరునిచేయగల ప్రేక్షకులు లేనందువల్ల ఈ కార్యక్రమం మొదలే కుంటుపడిందని చెప్పాలి.

మరోవిషయం ఏమంటే నాటక పోటీలలో సంగీత నృత్యాలకు స్థానం లేదు. అలాగే నృత్యాల మధ్య నాటకాన్ని చూపించటం గూడ వీటి నన్నిటినీ ఏకంచేసి ఒక కదంబ కార్యక్రమంగా తయారుచేసి తద్వారా అర్థులు చాచటం అవివేకం ఇన్ని కార్యక్రమాలు అంటే (నృత్య సంగీత నాటకాలు) తమ ముందుపెట్టుకుని అన్నిటినీ కలగాపులగంజేయటంకన్న నేటికవి విడదీసి ఓరోజు నాటక పోటీలు, ఇంకోరోజు నృత్యాలు ఇలాగ నిర్వహిస్తే బాగుండేదేమో!

మరొక్కవిషయం- అంత పెద్ద గాంధీభవన్ థియేటర్‌లో ఆక్కడక్కడ విసిరేసినట్టు కూర్చున్న ప్రేక్షకులకు స్టేజిమీద జరిగేది ఏమిటో (అంటే నాటకమో, అది ఏభాషో) కూడ తెలియటంలేదు- వేర్వేరుభాషల నాటక పోటీలు జరుగుతున్నవి గాబట్టి భాషలోకూడ స్పష్టత కనబడకుండా లౌడ్‌స్పీకర్ మొదలగు పరికరాలు సక్రమంగా వెలకొల్పబడక పోవడం కూడా విచిత్రం. ఏమనాలో తెలియడం లేదు.

ఆహూతులు ఎవ్వరూ లేకపోవటం మరో గమనించదగ్గ విషయం ప్రేక్షకులనుకొని వెచ్చుకోలేనప్పుడు ఆహూతులతోనయినా ఆడిటోరియం భర్తీ చేస్తే బాగుండేదేమో! ఇంతకారీ ఎత్తున కార్యక్రమం నిర్వహించదలచినప్పుడు పత్రికా విలేఖరులను కూడా ఆహ్వానించకపోవడం శోచనీయమైన విషయం.

ఇకముందన్నా ఈ "గిల్డు ఆఫ్ సినీ యాక్టర్సు మెంట్సు" వారు తమ కనీసపు బాధ్యతలను గుర్తించి అవకతవకలను అణగద్రొక్కుతారని ఆశిద్దాము.

ఇట్లు

ఆర్. ఎస్. యాజ్ఞవల్క్య

పోస్టాఫీసులేని ఇబ్బంది

ఆర్యా!

మాది జిల్లా వరంగల్ తా॥ మానుకోటలోగల అనంతవరము గ్రామము. ఇది మానుకోటకు 3 మైళ్ళదూరంలో కలదు. ఇక్కడ పోస్టాఫీసులేని కారణంగా గ్రామ ప్రజలకు ఎంత యోచ ఇబ్బందికలుగుతున్నది. ఇక్కడికొందరు పౌరులు దినపత్రికలు తెప్పించి చదువుకొన కుతూహలపడుచున్నారు. కాని పత్రికలు ప్రతిరోజు చేరనందువల్ల ప్రయత్నం విరమించుకొన్నారు. అంతియే కాకుండ మేము ఇక్కడ ఒక చిన్న గ్రంథాలయము స్థాపించప్రయత్నించుచున్నాము. దానికై వలయు దిన, వార, మాస పత్రికలు మొదలగు ఉత్తర ప్రత్యుత్తరములు సరియైన కాలములో జరుగుటకు, తపాలా ఆఫీసు అవసరమైయున్నది. ఇదియే కాక మా గ్రామమునకు గాంధీపురం, కొత్తూరు, మొదలగు గ్రామములు అతి సమీపమునగలవు. ఇక్కడ పోస్టాఫీసు కల్పించిన ఎడల ఆ గ్రామములకుకూడ ఎంతో సౌకర్యముగానుండును.

కావున పైవిషయాలన్నిటిని గమనించి అశ్రద్ధచేయకుండా వెంటనే మా గ్రామంలో ఏర్పాటు కల్పించుమని ప్రభుత్వము వారిని ప్రార్థించుచున్నాము.

ఇట్లు

అనంతవరం గ్రామప్రజలు

హైదరాబాద్ విద్యుచ్ఛక్తి శాఖ వర్కర్ల యూనియన్

12 వ వార్షిక సమావేశంలో యూనియన్ అధ్యక్షుడుగా శ్రీ బి-యస్. మహాదేవసింగ్, ఉపాధ్యక్షుడుగా శ్రీ జి-రాజయ్య, ప్రధానకార్యదర్శిగా శ్రీ ఎం- గోవిందాచారి, కోశాధిపతిగా శ్రీ ఎం-ఏ- ఖాదర్ ఎన్నికయ్యారు.

మిల్లుల్ని కూడా జాతీయం చేయాలి రాగలస్థితి

గుంటూరు జిల్లా పంటలపోటీలో గెల్చిన వారి బహుమతిప్రదాన సభలో మిల్లర్ల చర్యలను గూర్చి శ్రీ మంతెన వెంకట్రాజు ప్రభృతుల విమర్శ

[స్వ-వి-]

తెనాలి, జన 11

గుంటూరు జిల్లాలో వరి, జొన్న, పొగాకు పంటల పోటీలలో గెలుపొందిన రైతులకు తెనాలి గెయిటి థియేటరులో శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య (ఎం-ఎల్-ఏ) అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో స్థానిక సంస్థల మంత్రి శ్రీ డి. సంజీవయ్య బహుమతులు అందజేశారు. వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి. రామారావు స్వాగతమిచ్చారు. శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అధ్యక్షోపన్యాసములో రైతు పండించిన పంటకు సరియైనధర రాకుండా మధ్యదళారులు వ్యాపారస్తులు లాభాలు పొందుతున్నారని కేరళకు పంపదలచిన ధాన్యము పరిమిట్లు గుంటూరు జిల్లాలోని మిల్లర్లు అమ్మివేయుటవలన రైతుకు రావలసిన లాభము లభించుట లేదనీ దానికి కారణము మిల్లర్ల అక్రమ చర్యలేనని అన్నారు. అట్టి చర్యలు సాగకుండుటకు సహకార సంస్థలద్వారా వ్యాపారము సాగించుట రైతుకు లాభదాయకమనిఆయన తెలిపారు.

శ్రీ మంతెన వెంకటరాజు (ఎం-ఎల్-ఏ) మాట్లాడుచు మిల్లర్ల అసోసియేషన్ వారి చర్యలను నిశితంగావిమర్శిస్తూ వారి అక్రమ చర్యలను అరికట్టుటకై ప్రభుత్వమువారు బియ్యపు మిల్లులను, బస్సులమాదిరిగా జాతీయం చేసే పరిస్థితులు ఏర్పడగలవని అన్నారు.

మంత్రి సంజీవయ్య ఆంధ్రప్రదేశ్‌లో మూడవ ప్రణాళికా కాలములో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మింపబడగలదని దానికై వలసిన చర్యలు ప్రభుత్వము గైకొంటున్నదనీ చెప్పారు.

ఈ సందర్భంలో శ్రీ సంజీవయ్య ఎక్కువపంటలు పండించే రైతులు ఇన్‌కంటాక్సువారి కొరకు దొంగలెక్కలు వ్రాయకుండ సక్రమంగా పన్నులు చెల్లించే వ్యాపారస్తులు, లంచాలు పట్టని ఉద్యోగస్తులే యీ వాడు నిజమైన దేశభక్తులని ఉద్బోధించారు.

వ్యవసాయశాఖవారు ముఖ్యముగ పంట తెగుళ్ళను అరికట్టు విధానాలను గైకొని అధికోత్పత్తికి తోడ్పడవలెనని పశువుల, మానవుల రోగముల నివారణకన్న పైరులరోగాల నరికట్టుట అతిప్రాముఖ్యమని సహకార సంస్థలలోకూడ యెరువులు అధిక లాభాలకు విక్రయించు సంఘటనలు కొన్ని వినవచ్చుచున్నవని రైతుకు సరియైన కనీస ధరలకు ఎరువులను సప్లయి చేయుట సహకార సంఘములవారి ధర్మమైయున్నదని పేర్కొని శ్రీ సంజీవరెడ్డి పంటల పోటీలలో గెలుపొందిన రైతుల సభినందించారు. శ్రీ యం.వి. భాస్కరరావు (గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖాధికారి) తమ రిపోర్టులో రైతులు వ్యవసాయశాఖవారి సలహా ననుసరించి క్రొత్త విధానాలను యంత్రాలను వినియోగించినచో పదిరెట్లుపంట ఎక్కువ పండించే అవకాశము కలదన్నారు.

బహుమతి పొందిన రైతులు వరి పంటలో ప్రథమ బహుమతి శ్రీ కె-వి సుబ్బారావు (7920 పౌన్లు), జొన్న పంటలో ప్రథమ బహుమతి శ్రీ జాగర్ల మూడి నారాయణ (8760 పౌన్లు)

ఆలపాటి వెంకట్రామయ్య మార్కెట్టుకు శంకుస్థాపన

తెనాలి పూరెరువు ప్రాంతంలో మునిసిపాలిటీ వారిచే 20 మార్కెట్టు షాపులు రు. 2,40,000 లతో ఆలపాటి వెంకట్రామయ్య మార్కెట్టు నిర్మించుటకు మంత్రి శ్రీ డి. సంజీవయ్యచే శంకుస్థాపన జరుపబడిందికూడా. బహిరంగసభకు శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘం తెనాలి పట్టణ తాలూకా 2-8 మండల కాంగ్రెసు కమిటీల తరపున తెనాలి హోటల్ యజమానుల సంఘంతెనాలి పట్టణ నగల వ్యాపారస్తుల సంఘం, ఆంధ్రప్రదేశ్ హోటల్ వర్కర్స్ ఫెడరేషన్ కిరాణ వర్తకుల సంఘం, వండ్ల వర్తకుల సంఘం మొదలగు సంఘముల వారిచేగౌ॥ డి. సంజీవయ్యగారికి వినతి పత్రములు సమర్పించబడ్డాయి. మునిసిపల్ కమీషనర్ స్పెషల్ ఆఫీసర్ నగు శ్రీ పి. నాగభూషణం నాయుడు నివేదిక సమర్పించారు.

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి అధ్యక్షోపన్యాసములో డిస్ట్రిక్టు మునిసిపల్ ఆక్టులోని 28వ సెక్షన్‌ను పేర్కొని దీని మూలంగా పురపాలకుల అధికారం స్థాయిసంఘాలకు అడ్‌హాక్ సంఘాలకు దత్తం అయిపోతుందనీ దీని ఫలితంగా ముఠాలు, గొడవలు చివరకు పురపాలక సంఘాలు రద్దుకూడజరుగుచున్నదని దానిని సవరించవలసినదని ప్రభుత్వమును కోరారు. శ్రీ మంతెన వెంకట్రాజు ప్రసంగిస్తూ తెనాలి మున్సిపాలిటీని ప్రభుత్వమువారు రద్దుచేయటను సమర్థించారు.

మంత్రి శ్రీ డి. సంజీవయ్య ఆంధ్రప్రదేశములోని ప్రజలకు సభాముఖముగా నూతన సంవత్సరపు శుభాకాంక్షలు తెలియజేశారు. పిదపళంకుస్థాపన సందర్భములో నాదస్వరవాద్యం వాయించిన వేల్పూరి పెద్దన్న బృందముకూడికి మునిసిపాలిటి తరపున వెండి కప్పు బహూకరించబడినది. రాత్రికి శ్రీ సత్యనారాయణ పార్కులో గార్డెన్ డిన్నర్ జరుపబడినది.

....—

తెలంగాణ భవిష్యత్తుకు పోచంపాడు ప్రాజెక్టు ఆధారం

ఆదిలాబాద్‌లో శ్రీ జె.వి. ప్రకటన

ఆదిలాబాద్, జన 11

స్థానిక ప్రభుత్వోన్నతపాఠశాలలో ఈనెల 5వ తేదీన జరిగిన ప్రథమజిల్లా ఇరిగేషన్ సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ జె-వి-నరసింగరావు తెలంగాణ భవిష్యత్ అంతా పోచంపాడు ప్రాజెక్టు మీద ఆధారపడిఉందన్నారు. అధికార అనధికారుల మధ్య సయోధ్య ఉంటేనే వివిధసమస్యల పరిష్కారం లభిస్తుందనీ ప్రభుత్వం తలపెట్టే పథకాల వలన ప్రజలు లాభం పొందడానికి ఉద్యుక్తులు కావాలనీ శ్రీ నరసింగరావు కోరారు.

కడెంప్రాజెక్టు గండ్లను గురించి మాట్లాడుతూ స్వార్థపరులు కొందరీ విషయంలో ప్రభుత్వాన్ని దుయ్యబట్టే ప్రచారం చేస్తున్నారు గాని ప్రకృతికైవ పరీక్షానికి ఎవరుచేయగలిగిందేమి ఉన్నదనీ, లిఫ్టు ఇరిగేషన్ ద్వారా ప్రాజెక్టు క్రింది పంటల్ని ప్రభుత్వము కాపాడుతున్నదనీ ఆయన తెలిపారు. అదిలాబాద్ జిల్లాలోని సహజసంపత్తులన్నింటినీ సర్వుల అభివృద్ధికి వినియోగించాలని ఆయన కోరారు.

అసిఫాబాద్ ప్రీఎక్సెంప్షన్ బ్లాకుకు శ్రీ జె.వి- అధ్యక్షతన జరిగిన సభలో రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు ప్రారంభోత్సవము జరిపారు. అసిఫాబాద్ మున్సిపాలిటీఇరువురికీ పౌర సన్మానం జరిపింది.

8 వేల ఎకరాల సాగుదలకు అవకాశం కల్పిస్తూ లక్సెట్టిపేట తాలూకా కాశీపేట గ్రామంలో సహకార లిఫ్టు ఇరిగేషన్ పంపుకు మంత్రి శ్రీ జె-వి- నరసింగరావు ప్రారంభోత్సవం జరిపారు కూడా. ప్రాథమికారోగ్య కేంద్రానికి శ్రీ కళా వెంకట రావు శంకుస్థాపన చేశారు.

గద్వాల-అలంపురం కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

గద్వాల, జన 11

గద్వాల మండల కాంగ్రెసు మహాసభకై 18 వ తేదీన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి ప్రధమంగా విచ్చేస్తున్నారు. గద్వాల అలంపురం ఉభయ తాలూకాల కాంగ్రెసు కార్యకర్తల సమావేశం సందర్భంగా యేర్పాటు చేయబడింది-

---

పేకమిటీ సిఫారసులపట్ల తీవ్ర నిరసన

మేడ్చల్, జన 11

హైద్రాబాద్ జిల్లా ఉపాధ్యాయ సంఘ కార్యనిర్వాహకసమితి ఆధ్వర్యమున 4 వ తేదీన వికారాబాద్‌లో జరిగిన సభలో పేకమిటీ సిఫారసుల పట్ల తీవ్రనిరసన ప్రకటిస్తూ ఒకతీర్మానము చేయబడింది. తెలంగాణా పరిస్థితుల దృష్ట్యా విచారణచేయక కేవలం ఆంధ్రప్రాంతము దృష్ట్యా కమిటీసిఫారసులను చేయుటను ఖండిస్తూ జిల్లా శాఖ కార్యదర్శి శ్రీ సి రామయ్య జిల్లా కౌన్సిలర్ శ్రీ రామకృష్ణారెడ్డి వ్రసంగించారు. సభకుస్టేట్ కౌన్సిలర్ శ్రీ ఎం-ఎ- ఫాజిల్ అధ్యక్షత వహించారు.

మేడ్చల్ తాలూకా ఉపాధ్యాయ సంఘార్యధ్యక్షమున కూడా 8 వ తేదీన జరిగిన సభలో పేకమిటీ నిర్ణయాలను రద్దుచేసి ప్రభుత్వము నిష్పాక్షికమైన పేకమిషన్‌ను యేర్పాటు చేయాలని కోరుతూ ఒక తీర్మానముచేయబడింది. సభకు హైదరాబాద్ జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ పి-వి- రామకృష్ణారావు అధ్యక్షత వహించారు. తాలూకాశాఖ అధ్యక్షులు శ్రీ యం- నరసింహారావు పేకమిటీ సిఫారసులలోని అసంఖ్యాక లోపములను స్పష్టంచేశారు. హెచ్ యిగింగు స్కూల్ లెక్చరర్ శ్రీ కె-రాధాకృష్ణమూర్తి పేకమిటీ ఏర్పాటు నిర్ణయాలు న్యాయ శాస్త్రమునకు భిన్నముగ నున్నవని ఉదాహరించారు. శ్రీ కె. విఠలాచారి, శ్రీ ఫాజిల్, శ్రీ రామకృష్ణారెడ్డి, శ్రీ అలీవీన్ సలామ్, శ్రీ వై- బాలకృష్ణ తెలుగు, ఉర్దూకవితల ద్వారా విశాలాంధ్ర నిర్మాణము తర్వాత తెలంగాణ దుస్థితిని వివరించారు. కార్యదర్శి వి. చంద్రారెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ.ఎల్.ఎన్ స్వామి వందన సమర్పణము కావించారు. రాష్ట్రసంఘము ఆహ్వానించుటట్టి నిరసన చర్యలనయినను విజయవంతం చేయవలెనని శ్రీ సి.రామయ్య ఉద్ఘాటించారు. ముఖ్యమంత్రికి ఆర్థిక మంత్రికి, విద్యామంత్రికి పేకమిటీ నిర్ణయాలపట్ల అసమ్మతిని తెలుపుతూ టెలిగ్రాములు పంపబడినవి.

...—

నాగపూర్ - ఉమ్రేర్ పార్లమెంటరీ నియోజకవర్గం

నాగపూర్, జనవరి 11

నాగపూర్ - ఉమ్రేడ్ పార్లమెంటరీ నియోజక వర్గంలో ఉపఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎం ఎస్ అనే, సంయుక్త మహారాష్ట్ర సమితి బలపరుస్తున్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి శ్రీ బి. భోజ్‌గాదేలమధ్య నేరుగా పోటీ జరుగుతుంది. రిపబ్లికన్ పార్టీకిన్న వాదులవర్గానికి చెందిన శ్రీ హెచ్. వి. అబేడేనిన్న ఉపసంహరించుకున్నారు.

పోలింగ్ జనవరి 31 న ఫిబ్రవరి 1న జరుగుతుంది.

.....

దొంగ కరెన్సీ నోటు మార్చ ప్రయత్నించిన వ్యక్తి అరెస్టు

హైద్రాబాద్, జనవరి 11

దొంగ కరెన్సీ వంద రూపాయల నోటును మార్చడానికి ప్రయత్నిస్తుండగా మంగళవారంసాయంత్రం స్టేట్ బ్యాంకువద్ద నాంపల్లిలోని స్టార్ బార్ వెయిటర్ బాలయ్య అను వాతనిని పోలీసులు అరెస్టు చేశారు.

ఒక రిపైర్డుమిలిటరీ ఆఫీసర్ భాజా అమనుల్లా అను వాతడు తనకీ నోటు ఇచ్చినట్లు బాలయ్య చెప్పాడు. ఆ భాజా అమనుల్లా పాకిస్తాన్‌లో ఉంటున్నాడు. కాని యీమధ్య హైదరాబాద్ వచ్చాడట. చిల్లరకోసం నోటు బాలయ్య కిచ్చాడట.

దర్యాప్తు సాగుతున్నది.

మికోయాన్ పైకి కోడిగ్రుడ్లవాన

షికాగో, జన 10

సోవియట్ ఉపప్రధాని అనస్టాస్ మికోయాన్ డెట్రాయిట్‌నుండి నిన్న ఇక్కడికివచ్చిన సందర్భంలో ఉద్రిక్త నినాదాలతో హంగెరీ ఇతర తూర్పు ఐరోపా శరణార్థులు వ్యతిరేక ప్రదర్శనలు జరిపి మీదికి కోడిగ్రుడ్లు విసిరారు. విమానాశ్రయంలో జనం మికోయాన్‌మీద విరుచుకుపడరాగా పోలీసులు ఆయనకు రక్షణ కల్పించి బయటికి తీసుకు వెళ్ళారు.

ఆతడెక్కిన కారుమీద కోడిగ్రుడ్లు విపరబడ్డాయి "ఓయి, హంతకుడా, వెనుదిరిగిపో" అని నినాదాలు వినిపించాయి.

మికోయాన్ బసచేసిన హోటల్ వద్దకూడా ఇలాంటి ప్రదర్శనలేజరిగి పోలీసుల్ని త్రోసుకొని జనం మికోయాన్ గదిలో జొరబడ్డారు.

"ఈ ప్రదర్శనల్ని ప్రహసనాలుగా భావిస్తాను. ఇవి అమెరికా ప్రజల అభిప్రాయాలకు ప్రతిబింబాలుకావు" అని మికోయాన్ విలేఖరులతో అన్నాడు.

విలేఖరులతో మాట్లాడుతూ మికోయాన్ రష్యా నిన్న ఫ్రాన్స్‌కు పంపిన నోట్‌లో బెర్లిన్ సమస్యపై తన దృక్పథాన్ని మార్చుకొనలేదని తెలిపాడు. రష్యా దృక్పథం సక్రమమేననీ పైగా జర్మనీలో శాంతి ఒప్పందాన్ని గురించి కాము ప్రస్తావించదలుస్తున్నామనీ ఆతడన్నాడు.

డెట్రాయిట్‌లో కూడా మికోయాన్ ఒక విలేఖరులగోష్ఠి జరిపాడు. అందులో ప్రసంగిస్తూ ఆయన "ఎప్పుడూ అమ్మకంచారు తన వస్తువుకు రాగల ధరకన్న అధికధరను చెబుతూ ఉంటాడు; బేరమాడడం జరుగుతుంది కదా అని అలాగే బెర్లిన్ నుండి అన్ని సేనలు ఉపసంహరింపబడాలని రష్యా ప్రతిపాదించింది" అని చెప్పాడు. మాది రాజీ ప్రతిపాదనమే. పాశ్చాత్యసేనలు తొలగింపబడి మరో సేనలు ప్రవేశ పెట్టబడాలని మేము కోరడంలేదు అని మికోయాన్ అన్నాడు.

సుస్థిర శాంతికై రష్యా - అమెరికాలమధ్య సహకారాన్ని ఆయన కోరాడు.

మికోయాన్ వ్యతిరేక ప్రదర్శనల్ని విరమించాల్సిందిగా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ నిన్న ఒక విజ్ఞప్తి చేశాడు కూడా.

నూతన భవిష్యత్తుకై నవోన్మేష స్థితి

అభయంకర్‌నగర్ కాంగ్రెసు మహాసభ ప్రాధాన్యాన్ని గూర్చి ప్రధానినెహ్రూ ఉద్బోధ

నాగపూర్, జన 11

అభయంకర్‌నగర్ కాంగ్రెసుమహాసభలో ఆమోదింపబడే ప్లానింగ్, భూసంస్కరణల తీర్మానాలతో ఒకనూతన ప్రయోగాత్మక విధానం ప్రారంభం కాగలదని నిన్నరాత్రి యిక్కడొక బ్రహ్మాండమయిన బహిరంగ సభలో ప్రధాని నెహ్రూ ప్రకటించారు. మన చరిత్రలో నాగపూర్ ఒక శిఖర ప్రాయము కాగలదనీ, నాగపూర్ పేరు చిరకాలం తలంపులో ఉండగలదనీ ఆయన అన్నారు.

నూతన భవిష్యత్తును గురించిన నూతన చిత్రపటాన్ని ప్రజలముందు ఉంచి దారిద్ర్య జయ నిర్మూలనకుగాను ఆ తీర్మానాలలో ప్రతిపాదింపబడిన అంశాల

మహత్తరమైన 8 వ వారము

Cecil B DeMille's

THE TEN COMMANDMENTS

ది టెన్ కమాండ్‌మెంట్స్

పంచరంగుల చిత్రము

PLAZA - ప్లాజా

Secunderabad, సికింద్రాబాద్.

ఫోన్: 6555.

నేడు 2 ఆటలు: సా॥ 5-0, 9-15 గం॥

నేటి రాత్రి నేటి రాత్రి

శరత్ ఫిలిమ్స్

పులి చేసిన పెళ్లి

రీగల్ - హైదరాబాద్.

నేడు 2 ఆటలు: 6-0, 9-30 గం॥

మరియు అశోక్ - నిజామాబాద్. రోజ్ - కరీంనగర్.

హనుమాన్ - మహబూబ్‌నగర్.

(Cima) (పూర్ణ విడుదల.)

అద్భుతమైన 6 వ సంయుక్తవారము

భాస్కర్ ప్రొడక్షన్స్

పార్వతీకల్యాణం

నటీనటులు :- * కృష్ణకుమారి, * బాలయ్య, * గుమ్మడి, * రాగిణి,

సాగర్ రాజేశ్వర్

హైద్రాబాదు సికింద్రాబాదు

మరియు మార్కండేయ - వరంగల్.

(Trupix) (ఫిమ్రియారిలీజ్)

అద్భుతమైన 4 వ సంయుక్త వారము.

పారిజాత పిక్చర్స్ వారి

* ఫిర్ సుభహ్ హోగి *

తా॥ రాజ్‌కపూర్, మాలాసిన్హా, రెహమాన్, ముబారక్, లీలాచట్నీస్, జగదీష్ సేఠి,

నిర్మాత & దర్శకుడు: రమేష్ సైగల్.

రెండు థియేటర్లయందు ఉ॥ 10-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు మరియు ఆటల సమయంలో హెచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్.

రాయల్ & లిబర్టి

హైద్రాబాద్. హైద్రాబాద్.

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

రేడియో

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

మంగళవారం, జనవరి 13

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 బెజవాడ వినాయకరావు చౌదరి [విజయవాడ నుండిరిలే], 7-45 సంగీతశిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఎస్-ఎస్- బాలముకుంద్: హిందూస్థానీ గాత్ర సంగీతం, 1-00 కార్మికుల కార్యక్రమము, 1-30 వి-ఆర్- ధనం వాద్య గోష్ఠి సభా [ఎ-భ], 1-50 తె-వా, 2-00 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె,ళ్ళి 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 మరాటీ కార్యక్రమము, 7-30 సాహిత్య నందిని-స్వీయకవిత, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు [ఉర్దూ], 7-50 ప్రసంగము [ఉర్దూ], 8-00 శ్రోతలు కోరిన పాటలు (భ), 8-30 అన్నమాచార్య సంగీత సంచిక నిర్వహణ: విజయమూరి వరదరాజఅయ్యంగార్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 నాటిక [ఉర్దూ], 10-00 సుందరలోయ-రూపకము (ఆంగ్లం), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము భాగ్యలక్ష్మి సంగీత రూపకము, ప్రకటనలు, ధరలు, వాతావరణం. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం పురాణకాలక్షేపము (భాగవతము నుండి) అగ్రజ సత్యనారాయణ శాస్త్రి. 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 వీణ: నిలయ విద్వాంసుడు ఘనరాగతానం 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 శాస్త్రీయ సంగీతము (ఎ-భ), 9-30 హైదరాబాదు ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు. 6-40 భక్తిరంజని, 7-00 తె-వా. 7-15 బెజవాడ వినాయకరావు చౌదరి, 7-45 సంగీతశిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఎస్-ఎస్- బాలముకుంద్: హిందూస్థానీ గాత్ర సంగీతం, 1-00 కార్మికుల కార్యక్రమము, 1-30 వి-ఆర్- ధనం వాద్య గోష్ఠి సభా [ఎ-భ], 1-50 తె-వా, 2-00 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె,ళ్ళి 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 మరాటీ కార్యక్రమము, 7-30 సాహిత్య నందిని-స్వీయకవిత, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు [ఉర్దూ], 7-50 ప్రసంగము [ఉర్దూ], 8-00 శ్రోతలు కోరిన పాటలు (భ), 8-30 అన్నమాచార్య సంగీత సంచిక నిర్వహణ: విజయమూరి వరదరాజఅయ్యంగార్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 నాటిక [ఉర్దూ], 10-00 సుందరలోయ-రూపకము (ఆంగ్లం), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

భావి భారతీయ ఇంజనీర్ల శిక్షణ

బొంబాయి విద్యాలయానికి సోవియట్ ప్రవీణులు, యంత్రసామగ్రి

ఎక్కువమంది ఇంజనీర్లనూ, టెక్నీషియన్లనూ తర్ఫీదు చేయడానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద భారతదేశంలో నాలుగు పెద్దసాంకేతిక విద్యాలయాలు నెలకొల్పబడ్డాయి; యివి నేటానికంతో అవసరమైనంత మంది సోవియట్ దేశ సహకారంతో బొంబాయిలో నిర్మించబడుతున్న భారతీయ సాంకేతిక విద్యాలయం వీటిలో ఒకటి.

ఈ విద్యాసంస్థను నెలకొల్పడంలో సోవియట్ దేశం మొదటి నుండీ పాల్గొంటూ వచ్చింది. యునెస్కో సాంకేతిక సహాయకార్యక్రమం క్రింద మిత్రరాజ్యసమితి నిధికి సోవియట్ విశాఖపట్నం వద్దమీద ఒకకోటి రూబుళ్ళ విలువగల సోవియట్ శాస్త్రవిజ్ఞాన సామగ్రి యీ విద్యాసంస్థ కివ్వబడుతుంది. డిశంబరులో మాస్కోలో సోవియట్ భారతదేశాల మధ్య జరిగిన ఒడంబడిక ననుసరించి సోవియట్ దేశం యీవిద్యాసంస్థకు బహుమతిగా మరొక 30 లక్షల రూబుల్సు విలువగల సామగ్రిని యిస్తుంది. ఈవిద్యాసంస్థను నిర్మించడంలోనూ, విద్యాక్రమాన్నీ, శాస్త్ర విజ్ఞాన పరిశోధనా ప్రణాళికలనూ తయారు చెయ్యడంలోనూ సోవియట్ ప్రవీణులు భారతీయులతో సహకరించి పనిచేశారు.

గత జూలైలో పని ప్రారంభించిన యీవిద్యాలయంలో ఒక వందమంది ప్రథమవర్ష విద్యార్థులు చేర్చుకోబడ్డారు. నూరు సీట్లకు 3400 దరఖాస్తులు వచ్చాయంటే సోవియట్ ప్రవీణుల వద్ద సాంకేతిక విద్య నభ్యసించాలనే కోర్కె భారతీయ యువకులలో ఎంతగా వున్నదో తెలుస్తుంది. ఈ విద్యాలయంలో పనిచేస్తున్న భారతీయులకు (వీరిలో చాలమంది యువనిపుణులు) సోవియట్ ప్రొఫెసర్లు తమ అనుభవాన్నీ విజ్ఞానాన్నీ పంచియిస్తున్నారు. అప్పుడే మన్పయిమంది ఇంజనీర్లు సోవియట్ ప్రవీణుల వద్ద శిక్షణ పొందేరు, మరికొంతమంది యిప్పుడు తర్ఫీదవుతున్నారు.

సోవియట్ నిపుణులవని హర్షించబడుతూంది.

'ఎన్నో యిబ్బందులెదుర్కొన్నప్పటికీ వారు అద్భుతంగా పనిచేశారు, మాకెంతో తోడ్పడ్డారు అని యీ విద్యాలయం డైరెక్టరు డాక్టర్ కేల్కర్ అన్నారు.

ఈ విద్యాసంస్థకు చెందిన లేబొరేటరీలకూ, వర్క్‌షాపులకూ, సోవియట్ దేశంనుండి వచ్చిన ఆధునిక సామగ్రి అమర్చబడుతూంది. లేబొరేటరీలలో అప్పుడే శాస్త్రవిజ్ఞాన పరిశోధన జరుగుతూంది. మంచి నాణ్యమైన యీ సామగ్రి ప్రశంసలకు పాత్రమైంది.

ఈవిద్యాలయ భవనాలు బొంబాయికి సమీపంలో ప్రస్తుతం నిర్మాణంలో వున్నాయి.

వివిధ లేబొరేటరీలుండే తొలి ఆరు భవనాలు రాబోవు వేసవికి పూర్తి అవుతాయి. విద్యాలయ భవన నిర్మాణం పూర్తిఅయిన తరువాత, అందులో 1200 మంది అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, 500 మంది పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు చేర్చుకోబడతారు. (టాస్)

17వ శతాబ్దంలో రష్యా భారత సంబంధాలు

సోవియట్ దేశంలో గ్రంథ ప్రచురణ

"17వ శతాబ్దంలో రష్యా భారత సంబంధాలు" అనే గ్రంథాన్ని మాస్కోలోని ప్రాచ్య సారస్వత ప్రచురణాలయం వారు ప్రచురించారు. ఇదే చారిత్రిక పత్రాల సంకలనం.

17వ శతాబ్దపు రష్యా భారత సంబంధాలకు చెందిన పత్రాల తొలి సంపుటియిది. భారతీయవర్తకులతో సంబంధాలను నిర్ణయిస్తూ జార్ చక్రవర్తులు జారీచేసిన ఫర్మానాలు, ప్రాచ్యదేశాలకు వెళ్ళే రష్యన్ అధికారులకూ, వర్తకులకూ యివ్వబడిన ఆదేశాలు, భారతీయ యాత్రికులు చెప్పిన కథల రికార్డులు, వస్తువుల జాబితాలు, కొనుబడి అయిన భారతీయ వస్తువుల వివరాలు, రష్యన్ అధికారులకూ భారతీయ వర్తకులకు మధ్య సంబంధాలను గూర్చి తెలియజేసే వివిధ దరఖాస్తులు (జార్ చక్రవర్తులకు పంపబడినవి) యీ సంపుటిలోవున్నాయి; ఇవి యింతకు మునుపు ప్రచురించబడలేదు.

మొట్టమొదటి భారతీయ వర్తకులు 1615లో ఆస్ట్రిఖాన్‌లో నివాసం ఏర్పరచుకున్నారని యీపత్రాల వల్ల స్పష్టమవుతుంది. ప్రాచీనకాలం నుండీ భారతీయ వర్తకుల వలసలు ట్రాన్స్‌కాకాసియా ఇరాన్‌లలో వుండేవి, అక్కడినుండే వారు ఆస్ట్రిఖాన్‌కు వచ్చారు. పదేళ్ళ తరువాత వారికోసమై ఆస్ట్రిఖాన్‌లో ఒకవాడ నిర్మించబడింది.

తరువాత భారతీయ వర్తకులు మాస్కో, కజన్, యారోస్లావ్, సారటోవ్‌లకు తమ సరుకులు పట్టుకుని వచ్చి వ్యాపారం సాగించారు. వారు మొరాకో చర్మాలు, వజ్రాలు మొదలైన రాళ్ళు, నూలుబట్టలు, సుగంధద్రవ్యాలు, ఓషధులు రష్యాకు పట్టుకువచ్చినవాటికి బదులుగా ఫర్స్, చర్మాలు, పీపాలు, రంగుబట్టలు, గాజుసామాను, బాతులు, హంసలు ఇండ్రుకలు మొదలైనవి తీసుకు వెళ్ళేవారు.

17వ శతాబ్దాంతంలో భారతీయ వర్తకులు, ప్రాచ్యదేశాలతో రష్యా జరిపిన వాణిజ్యంలో ఒక ప్రధానపాత్ర నిర్వహించారు. రష్యాలో వారికి పూర్తి మతస్వాతంత్ర్యముండేది. వారిలో కొందరు రష్యన్ పౌరసత్వాన్ని స్వీకరించారు. అప్పుడు వారికి రష్యన్ వర్తకులతో సమానహక్కు లివ్వబడ్డాయి. ప్రభుత్వం భారతీయ ఆస్తినీ, వ్యక్తిగత ప్రయోజనాలనూ కాపాడేది.

రష్యా భారతదేశాలమధ్య ప్రత్యక్ష దౌత్య, వ్యాపార సంబంధాలను నెలకొల్పడానికి రష్యన్ ప్రభుత్వం చేసిన తీవ్ర ప్రయత్నాల చరిత్రకూడా యీ గ్రంథంవల్ల బాలవరకు విశదమవుతూంది.

పురాతనపు పార్కు చేపలు

ఇటీవల సైబీరియాలోని తురా నదీ ప్రాంతంలో సర్వేచేస్తూ కొందరు పుద్యోగులు, లోయలోనూ, నదీ ప్రాంతంలోనూ ప్రాచీన పార్కు చేపల అవశేషాలను చూశారు. ప్రాచీన యుగంలో పశ్చిమ సైబీరియన్ పల్లపు భూమి అంతా యూరల్స్‌వరకూ ఒక విశాలమైన సముద్రంగా వుండేదన్న సిద్ధాంతాన్ని యిది ధృవపరస్తూంది.

ఈ అవశేషాలనూ, అవిదొరికిన ప్రదేశాన్ని పరిశీలనలు జరపడం, యూరల్స్‌కూ ఇర్టిష్‌నదికీ మధ్య నదులూ, లోయలూ ఎలా ఏర్పడ్డాయో తెలుసుకోడానికి, జల విద్యుత్ కేంద్రాలూ, కాలువలు, ఆనకట్టలు, నదీకేవుల నిర్మాణానికి పరిశీలించవలసిన ఒక ముఖ్యాంశమైన నాటి జియోలాజికల్ చరిత్రను తెలుసుకోడానికీ చాల తోడ్పడుతుందని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. (టాస్)

.....

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం-4890

హైదరాబాదు, జనవరి 10

బంగారం	114-0-0
ఆర్నోక్ పీపులు	114-8-0
నవరసు	78-0-0
వెండి 100 తు.	199-0-0
చిల్లర తు 1 కి 1-15-3	

సోవియట్ దేశంలో కాళిదాస రచనల అధ్యయనం

వి. కోల్బేట్‌స్కీ

1792లో ప్రముఖ రష్యన్ రచయితా నికొలాయ్ కరమ్‌జిన్ "శాకుంతలం" నుండి కొన్ని భాగాలు అనువదించి ప్రచురించడంతో మహాకవి కాళిదాసునుగూర్చి రష్యన్ పాఠకులకు తొలి పరిచయమేర్పడింది. తన అనువాదానికి కరమ్‌జిన్ వ్రాసిన పీఠికలో యిలా వ్రాశారు.

"ఈ నాటకంలో అడుగడుగునా మనోహరమైన కవితా సౌందర్యమూ, సునిశిత భావ ప్రకటన, ఆ పేదన, సుఖసన్నమైన వసంత సాయంకాలపు భాసిస్తున్న అద్భుత పేలత్వ, స్వచ్ఛమై సహజసుందరమైన ప్రకృతి రామణీయకత, పరిపూర్ణ ప్రజ్ఞావ్యుత్పత్తులు నేను దర్శించగలిగాను. హోమర్ కవిత ప్రాచీనగ్రీసుకు ప్రతిబింబమైనట్లుగానే "శాకుంతలం" ప్రాచీన భారతదేశపు సుందరచిత్రమని చెప్పవచ్చును. ఈ చిత్రాలలో ప్రజల స్వభావాలు, ఆచారవ్యవహారాలు కనిపిస్తాయి. మహాకవి కాళిదాసు హెూమర్ అంతటివాడని నా భావం.

ఈ మహాకవి రచనలు అనేక శతాబ్దాలక్రితమే రచించబడినప్పటికీ అవి తమ ప్రాచీనత, రసనివయక ప్రాముఖ్యమునుబట్టి మాత్రమే కోల్పోలేదు. కాళిదాసు పేరు ప్రపంచమంతటా ప్రసిద్ధికెక్కినది. సోవియట్ దేశంలో కూడా ఆయన రచనలు బహుళ జనాదరణను చూరగొన్నాయి. ఇది కొంతవరకు సోవియట్ భారతీయ విద్యాధ్యయన వేత్తలు యీ మహాకవి రచనలను చాల మట్టుకు అనువాదం చేయడం వల్లనే. రష్యాదేశపు ప్రముఖ సంస్కృత పండితులు సర్వదా కాళిదాసు రచనలవల్ల ప్రగాఢశ్రద్ధా సక్తులు కనబర్చారు. గౌరవ అకాడెమీషియన్ ఎఫ్. అడెలంగ్, ప్రొఫెసర్ ఐ. మినయేవ్, అకాడెమీషియన్లు ఎస్.ఓల్డెన్‌బుర్గ్, ఎఫ్.షెర్బట్‌స్కీ, ఎ. బరన్నికోవ్ తదితరులు కాళిదాసుకృతులగూర్చి చాలవ్యాసాలు రచించారు.

కాళిదాసు జీవితంగురించిగాని ఆయన కృషినిగురించిగాని సరియైన సమాచారం సాహిత్య చరిత్రలో కానరావడం లేదు- ఆయన క్రీస్తుపూర్వం 1వ లేదా 2వ శతాబ్దంనాటివాడని కొందరూ, క్రీస్తుతరువాత 5వ శతాబ్దంలో విక్రమాదిత్యుని కాలంలో ఆయన రచనలు చేశారని కొందరూ భావిస్తున్నారు- ఇందులో రెండవ అభిప్రాయాన్ని సోవియట్ భారతీయ విద్యాధ్యయనవేత్తలు బలపరుస్తున్నారు- కాళిదాసువంటి మహామేధావి అవతరించాడంటే అది ప్రాచీన భారతదేశంలో సంస్కృత వాఙ్మయం ఎంత మహోన్నత శిఖరాలనందుకొన్నదో రుజాదోవు చేస్తూంది-

"మాళవికాగ్నిమిత్రం," "అభిజ్ఞాన శాకుంతం", "విక్రమోర్వశీయం" అనే మూడు నాటకాలలోనూ, "మేఘదూత" "కుమారసంభవం", "రఘువంశ" కావ్యాలలోనూ కాళిదాసుని మహత్తర ప్రతిభా విశేషాలు వ్యక్తమయినాయనీ, అవి ఒక్కొక్కటీ కావ్యజగత్తుకు మకుటప్రాయకమైనవనీ సోవియట్ భారతీయ విద్యాధ్యయన వేత్తల అభిప్రాయం. వీటిలో 'మేఘదూత' భావకవితా రీతికి, "కుమారసంభవం' రఘువంశ' కావ్యాలు ఐతిహాసిక కవితారీతికీ చెందినవి.

కాళిదాసుని కావ్యాలు సోవియట్ దేశంలో ఎక్కువగా పఠించబడుతున్నాయి. సోవియట్ భారత దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలు పెంపొందడంతో యిది మరింత సులభతరమవుతూంది. సోవియట్ భారతీయ విద్యాధ్యయన వేత్తలు భారతీయ మిత్రులన సహకారంతో యీ మహాకవి జీవితంగూర్చీ, రచనలగూర్చీ అధికంగా పరిశోధనలు సాగిస్తున్నారు. సోవియట్ సంస్కృత పండితుడు వి. కె. కల్యనోవ్, అతని సహచరుడు వి. జి. ఎర్మన్‌లు రచించిన "కాళిదాసుని రచనలగూర్చి ఒక వ్యాసం" అనే గ్రంథం అయనగూర్చి యిటీవ. వెలువడిన ఉద్గ్రంథాలలో ఒకటి. ఇది యీవిడాది మాస్కోలో ప్రభుత్వ కాల్పనిక సాహిత్య ప్రచురణాలయం ప్రచురించింది. ఇందులో ఈ మహాకవినిగూర్చి భారతదేశచరిత్ర, భారతీయ సాహిత్యంగురించీ చాల విషయాలున్నాయి. (టాస్)

భారతదేశంలో ఫ్లాష్‌లైట్ల ఉత్పత్తి

ఫ్లాష్‌లైట్లు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతున్నవి. అంతేకాక భారతదేశానికి చాల అవసరమైన విదేశీ మారకం, ద్రవ్యం పొదుపుకు కూడ ఎంతో తోడ్పడుతున్నవి. మొన్న మొన్నటి వరకు భారత దేశానికి కావలసిన ఫ్లాష్‌లైట్లన్నీ చాల వరకు విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసి వచ్చేది. దానివల్ల భారత దేశానికి విదేశీ మారకంలో ఇంచుమించు కోటి రూపాయల వరకు హరించుకు పోయేది.

లక్నోలో కొత్తగా స్థాపించిన ఫ్లాష్ లైట్ ఫ్యాక్టరీ మూలంగా విదేశమారకం చాలకలిసి 'రావచ్చుననుకొంటున్నారు. అమెరికన్ నంస్థ నేషనల్ కార్బన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ లక్నోలో నిర్మించిన ఈ కర్మాగారంలో ప్రఖ్యాత "ఎవిరెడీ" ఫ్లాష్ లైట్లు తయారవుతవి. ఆ విధంగా ఇండియాలో ఒక నూతన పరిశ్రమకు అంకురార్పణ జరిగింది.

60 000 చతురపు అడుగుల విస్తీర్ణంలో 80 లక్షల రూపాయలు వెచ్చించి చాల నైపుణ్యంతో ఈ ఫ్యాక్టరీ నిర్మించారు. ప్రపంచంలో అధునాతనమైన మెటల్ వర్కింగ్ అండ్ ఫినిషింగ్ యంత్రాలను ఇందులో అమర్చారు. ప్రతిరోజు ఒకే విధ్వ చొప్పున పని చేసిన ఏడాదికి దానిలో 60,000 ఫ్లాష్‌లైట్ కేసులు దాకా తయారు కాగలవు.

ఈ అధునిక యంత్రాలయములో పూర్తిగా ఎయిర్ కండిషన్ చేశారు. ఇందువల్ల పేసవిలో పనివాళ్ళందరూ హాయిగా పని చేయడమేకాక, దుమ్ము పడకుండా లైట్ కేసులను తయారు చేయ వీలవుతుంది. రిఫ్లెక్టర్ల పై అల్యూమినాన్ని పల్చగా పూతపూసే హై వాక్యూమ్ కోటింగ్ యంత్రం వంటిది లక్నోలోతప్ప సూయజ్‌కు తూర్పునగల దేశాలలో మరెక్కడా లేదు. సిల్వర్ పూత పూసిన రిఫ్లెక్టర్ల కంటే ఇవి ఎంతో తేజోవంతంగా ఉంటవి.

1958 డిసెంబరు మాసారంభంలో ఉత్తర ప్రదేశ్ గవర్నరు శ్రీ వి.వి. గిరి ఈ యంత్రాలయానికి ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంలో ఇండియాలోని నేషనల్ కార్బన్ సంస్థ చైర్మన్ - మానేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీ జె. ఆర్. గాలోవే పసంగిస్తూ ప్రస్తుతం భారతదేశంలో పారిశ్రామికసమరం ముమ్మరంగా సాగుతున్నదన్నారు. ఈ నూతన యంత్రాలయం ఇండియా, అమెరికాల సమష్టి సంస్థ అని తెలియజేశారు. "అమెరికాలోని న్యూయార్క్ యూనియన్ కార్బైడ్ కార్పొరేషన్ ఈ సంస్థలో 60 శాతం వాటాలు కలిగిఉన్నది.

అమెరికాలో ఈ కంపెనీ స్థాపించిన ఈ 32 సంవత్సరాలనుంచి సాధిస్తున్న అభ్యుదయానికి ఈ కొత్త ఫ్యాక్టరీ ఒక మచ్చుతునక. సాలీనా 150,000,000 డ్రై బ్యాటరీలను తయారుచేసే రెండు పెద్ద ఫ్యాక్టరీలను ఆ సంస్థ కలకత్తాలోనూ మద్రాసులోనూ యిదివరకు యేర్పాటుచేసి ఉన్నది.

ఇండియాలో ఆ కంపెనీ తాలూకు డ్రై బ్యాటరీలనుగురించి ఎంతోమంది అనుభవజ్ఞులు పరిశోధనలు చేశారు. ఈ లేబరేటరీలలో కనిపెట్టిన నూతన విషయాల మూలంగా ఇండియాలో డ్రై బ్యాటరీల జాతీయ పరిమాణాలు రూపొందించ వీలయింది.

ఆ అమెరికన్ సంస్థ కలకత్తాలోని తన రోలింగ్ మిల్ నుంచి ఇండియాకు కావలసిన తుత్తినాగం (జింక్) రేకు సరఫరా చేస్తున్నది. డ్రై బ్యాటరీలకూ, రోల్డు జింక్ అవసరమైన అనేక పరిశ్రమలకూ కావలసిన రేకు ఆ ఫ్యాక్టరీనుంచి లభిస్తున్నది.

అంతేకాక: ఎగుమతులు పెంపొందించేందుకు ఆ అమెరికన్ సంస్థ అనుక్షణమూ కృషి చేస్తూ, ఇండియాకు కడు అవసరమైన విదేశీ మారకాన్ని సంపాదించిపెడ్తున్నది. ఉదాహరణకు క్రిందటేడాది ఆ సంస్థ ఎగుమతుల విలువ 15 లక్షల రూపాయలకు మించి ఉన్నది. ఆ కంపెనీ కార్యకలాపాలకు అవసరమైన ముడి పదార్థాలు ఇండియాలోనే దొరికేటట్టు చూచే తీవ్ర ప్రయత్నం వల్ల అలాంటి పదార్థాలు విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసిన అవసరాన్ని చాలవరకు తగ్గిస్తున్నది.

ఆ సంస్థ తలపెట్టిన విస్తృత కార్యక్రమంలో కొత్తగా నిర్మింపబడిన ఈ ఫ్లాష్ లైట్ల ఫ్యాక్టరీకూడా ఉన్నది. అంతేకాక, బొంబాయిలో పాలిప్లిలెన్, సింథటిక్ ఆర్గానిక్ కెమికల్స్ తయారు చేసే కర్మాగారమునుకూడా ఆ సంస్థ నిర్మిస్తున్నది.

మహత్తరమైన 4 వ సంయుక్త వారము

నియోలైట్ ఫిలిమ్స్ వారి

సన్ ఆఫ్ సింద్‌బాద్

తా॥ ప్రేమ్‌నాథ్. జనీజ్. నిషి. తివారి. షమ్మి. సుందర్. కుల్‌దీప్. జగదీష్ భగవాన్. పూర్ణిమ.

కృష్ణా పిక్చర్‌హౌస్ చిత్రా

హైద్రాబాద్. మల్లేపల్లి సికింద్రాబాద్.

(Trupix) శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్.

అద్భుతమైన 8 వ సంయుక్త వారము

జయంతీవారి

* పెళ్లినాటి ప్రమాణాలు *

[తెలుగు]

తా:- నాగేశ్వరరావు, జమున, రాజసులోచన, రమణారెడ్డి. యస్. వి. రంగారావు,

దీపక్ మహల్ & ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-0 & 9-15 గం॥

రాజరాజేశ్వరి - వరంగల్.

(Cima) నవయుగ రిలీజ్.

సంక్రాంతికి ప్రత్యేక ఆకర్షణీయ చిత్రము.

14-1-59 సా॥ 3.30 నుండి విడుదల

అసమాన వినోద చిత్రమును వెండితెరపై చూచి ఆనందించండి:

మిమ్ముల కడుపుబ్బ నవ్వించు హాస్యరస చిత్రము.

కె. ఎస్. ఫిలిమ్స్

చల్‌తి కా నామ్ గాడి

తా॥ అశోక్‌కుమార్, మధుబాల, కిషోర్‌కుమార్, అనూప్‌కుమార్, వీణా, కె. ఎన్. సింగ్, సజ్జన్ ఎస్. ఎన్. బెనర్జి, హెలెన్, కక్కూ.

దర్శకత్వం: సత్యన్‌బోస్. సంగీతం: ఎస్. డి. బర్మన్ లిరిక్స్: మజ్రూసుల్తాన్‌పురి.

ఒకే పర్యాయము: అశోక్ & మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

(Trupix) విజయవిడుదల.

14-1-59 సా॥ 3.30 నుండి ప్రారంభము గొప్ప పొంగల్ ఆకర్షణ

ప్రభా పిక్చర్స్

"హరిశ్చంద్ర"

తా॥ సావుమోదక్, సులోచన, కన్హయలాల్, నిరంజన్‌శర్మ, సూర్యకాంత్, సంకిదాస్, రుజూనా, కాంచన్‌మాల, చేతన్‌కుమార్.

దర్శకత్వం: ధీరూభాయ్ దేశాయ్. సంగీతం: సుశంత్ బెనర్జి.

ప్రభాత్ & ? ? ?

హైద్రాబాద్. సికింద్రాబాదు.

న్యూమదన్ - గుల్బర్గా. రాజ్ మహల్ - జాల్నా.

దీపక్ - లాతూర్. శేష్‌మహల్ - విజయవాడ.

(Trupix) జనరల్ ఫిలిమ్ ఏజన్సీస్ విడుదల.

జాగ్రత్త! నకలును చూచి మోసపోవద్దు
సరియైన అసలు గుర్తులను చూచి కొనండి
★ ★ ★
త్రీ స్టార్స్ క్వీన్ బ్రాండి
తయారు చేయువారు దశరథ్ అండ్ కో, మైసూరు

మీరు కొనేముందు ముఖ్యమగు మూడు విషయములను గమనించండి.
సీసా మూతపై దశరథ్ అండ్ కో అండ్ ఇరాని మైసూరు
తెల్లని లేబిలుపై నలుపు మరియు బంగారు రంగుగల అక్షరములు.
తయారు చేయువారు
దశరథ్ అండ్ కో, మైసూరు
DASARATH & Co., MYSORE
అన్ని బ్రాండి దుకాణములలో దొరకును

సంక్రాంతికి నూతన స్టాకు వచ్చినది
DRAM DRESSES
రామ్ డ్రెసెస్
సుల్తాన్ బజార్ క్రాస్, హైదరాబాద్. (A.A)

నేటి రాత్రి నేటి రాత్రి
అన్నపూర్ణా హరి
* మాంగల్యబలం *

తారాగణం:- * సావిత్రి * నాగేశ్వరరావు * బేబిశశికళ * రేలంగి * సూర్యకాంతం * కన్నాంబ * వరలక్ష్మి * రంగారావు * రమణమూర్తి * కుటుంబరావు * డా॥ శివరామకృష్ణయ్య * వంగర.
నిర్మాత: డి. మధుసూదనరావు.
దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు.
ప్యాలెస్ & అజంతా
హైదరాబాదు. సికింద్రాబాదు.
నేడు 2 ఆటలు: 6-0 & 9-30 గం॥
రామా - వరంగల్.
నవయుగ విడుదల
[Trupix]

Edited Printed and Published by N. Narotham Reddy MA for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad A P.

అమలాపురంలో ప్రాచ్య ఉన్నతపాఠశాల

సాహితీ సమితి సారస్వత సప్తాహంలో అభ్యర్థన

[వ్రా. వి.]

అమలాపురం, జనవరి 11

అమలాపురం సాహితీసమితి యాజమాన్యమున సారస్వత సప్తాహం డిసెంబర్ ఆఖరువారంలో శ్రీ కోనసీమ ఖానోజీ రామర్స్ కళాశాల ఆడిటోరియములో జరుపబడినది. 24వ తేదీ సాయంత్రం శ్రీ జిల్లెళ్ళ ఖానోజీ రామనర్సు జమీందారు (పేరూరు) అధ్యక్షతను సభా కార్యక్రమము ప్రారంభమయినది. సమితి కార్యదర్శి శ్రీ మల్లాదిగోపాలకృష్ణశర్మ స్వాగతమిచ్చారు.

మొదటిరోజు శ్రీ శిష్టా సూర్యనారాయణ వీణావాద్యంతో మొదలయింది డాక్టరు శ్రీ మంథా సుబ్బారావు సాహిత్యము ప్రయోజనావశ్యకతలను వివరించారు. "విద్వత్కవిశేఖర" శ్రీ వేంపరాల సూర్యనారాయణశాస్త్రి ప్రాచీన తెలుగు సాహిత్యాన్ని సింహావలోకనము చేశారు. శ్రీ కొల్లి అనంత పద్మనాభశాస్త్రి "కాళిదాసు"ను గురించి వ్రసంగించారు. సభాధ్యక్షులు శ్రీ జిల్లెళ్ళ ఖానోజీరామర్సు ప్రాచీన సాహిత్యాధ్యయనావశ్యకత నుద్ఘాటించుచు, సంప్రదాయ సిద్ధమయిన ప్రాచీన భారతీయ సాహిత్యాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనపై గలదను సంగతిని ప్రతి భారతీయుడును గుర్తింప వలెనన్నారు.

మరునాడు మహాసభకు శ్రీ వేంపరాల సూర్యనారాయణశాస్త్రి (స్థానిక కళాశాలఆంధ్రోపన్యాసకులు) అధ్యక్షతను వహించారు. శ్రీ కొల్లూరి సోమశేఖర శాస్త్రిలు (మోడేకురు సంస్కృత కళాశాల అధ్యక్షులు) అద్వైత దర్శనమునుగురించి విపులీకరించారు. శ్రీ జటావల్లభుల పురుషోత్తం [సంస్కృతోపన్యాసకులు- గవర్నమెంటు కళాశాల, విజయవాడ] కాళిదాసు కవితా వైభవమును గురించి తెలిపారు. "మహాపాధ్యాయ". "బాలవ్యాస" శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి మహాభారతాన్ని సమీక్షించి భారత ప్రాశస్త్యమును వివరించారు.

26వ తేదీ సభకు శ్రీ దేవగుప్తాపు విశ్వేశ్వరరావు అధ్యక్షతను వహించారు. ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠాధ్యక్షులు శ్రీ కేశిరాజు వేంకటనరసింహ అప్పారావు [కొవ్వూరు] "కాళిదాసుపై రామాయణ ప్రభావము" అనుశీర్షికపై ఉపన్యసించి రాము సంస్కృతభాషలో రచించిన "పంచవటి" "గంగాలహరి" అను సంస్కృత ఖండకావ్యాలను చదివి వినిపించారు. "మహోపాధ్యాయ" శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి "పాండవులదాయభాగము"నుగురించి ప్రసంగించారు.

నాగ్గవదినం శ్రీ గిడుగు సూర్యనారాయణ (వకీలు—అమలాపురము) సభకు అధ్యక్షత వహించారు- "శ్రీ జటావల్లభుల జగన్నాథము రామరాజభూషణుని "హరిశ్చంద్ర నలోపాఖ్యానము"లోని మధురములగు ఘట్టములను తీసుకొని అందలి కవితావైభవముపై ప్రసంగించారు- శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి "కృష్ణరాయబారము" లోని రహస్యములను వెల్లడించారు— వారికి సమితి తరపున అర్ధనూట పదారులు పారితోషికముగా సమర్పింప బడింది-

ఆమరునాటి ఉదయం శ్రీ దువ్వూరి వేంకట కృష్ణారావు(వకీలు—అమలాపురము) అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ కందుకూరి రామభద్రరావు (ప్రధానోపాధ్యాయులు—స్థానిక ఉన్నత పాఠశాల) నవ్యసాహిత్యములోని విశేషములను గురించి ప్రసంగించుచు సమయ పరివర్తనముతో పాటు సాహిత్య మెట్లు పరివర్తన చెందును అను విషయమును సోదాహరణముగ చర్చించారు- శ్రీ చిలుకూరి పాపయ్య శాస్త్రి [ఆంధ్రోపన్యాసకులు-గవర్నమెంట్ పి-ఆర్-కళాశాల, కాకినాడ] "శ్రీనాథుని అగాధ విద్వత్త- కవితా వైభవము" లపై నుపన్యసించారు- శ్రీ ముదునూరి రామభద్రరాజు (ఆంధ్రోపన్యాసకులు, స్థానికకళాశాల]కళాపూర్ణోదయ రచనలో శ్రీ పింగళి సూరనాచార్యుడు చూపిన రచనా కౌశలమును విస్తరించారు- వాటి సాయంకాలపు సభకు శ్రీ వేంపరాల సూర్యనారాయణశాస్త్రి అధ్యక్షత వహించారు- శ్రీమల్లాది గోపాలకృష్ణశర్మ[హిందీపండితులు, స్థానికకళాశాల "వ్రీకృతివర్ణనము- కాళిదాసు" అను శీర్షికపై నవిర్మముగ నుపన్యసిస్తూ అతడు సంస్కృత సాహిత్యమునకెగాక విశ్వసాహిత్యమునకు మకుటమణి యని వాకుర్చారు- శ్రీ వక్కలంక లక్ష్మీపతిరావు (ఆంధ్రోపన్యాసకులు, స్థానికకళాశాల) సంస్కృతములో తమ యుపన్యాసము నారంభించి తెలుగులో "తెలుగు కవుల పోకడ"లను గురించి ఉపన్యసించారు- శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రి శ్రీ నాథుని యాంధ్రదేశాభిమానమును, ఆతడు వర్ణించిన తత్తత్ప్రదేశములు సూక్ష్మనిరీక్షణశక్తిని, అతని కవితనుండి ఇతరములగు శాసన ప్రమాణములనుబట్టి నిరూపించారు-

సాయంకాలము శ్రీ పుల్లెల శ్రీ రామచంద్రుడు (సంస్కృతోపన్యాసకులు- స్థానికకళాశాల) అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ శిష్టా సూర్యనారాయణ ఆధునికాంధ్ర సాహిత్యాన్ని సమీక్షించారు. శ్రీ వేదుల వేంకటరావు (సంస్కృతాంధ్ర పండితులు-కొత్తపేట) మను చరిత్రమును గురించి ఉపన్యసించారు. అధ్యక్షులు "అభిజ్ఞాన శాకుంతలము"లోని విశేషములను తెలిపారు.

మరునాడు శ్రీ వక్కలంక లక్ష్మీపతిరావు అధ్యక్షతను "అశుకవి చక్రవర్తి" శ్రీ ద్విభాష్యం వేంకటాచార్యులు తమ యవధానానుభవములను గురించి ప్రసంగించారు- శ్రీ వేంపరాల సూర్యనారాయణశాస్త్రి (అధ్యక్షులు పాహితీ సమితి) భారతమును గురించి అధ్యక్షులు సంస్కృతాంధ్రములలో "కాళిదాసు"ను గురించి ప్రసంగించారు-

శ్రీ వేంపరాల సూర్యనారాయణశాస్త్రి అధ్యక్షతన తుదినాటి సభ జరిగింది- శ్రీ జిల్లెళ్ళ వేంకట నరసింహఖానోజీ (పేరూరి జమీందారుగారి పుత్రుడు) వీణా వాదనం చేశారు- శ్రీ దేవగుప్తాపు విశ్వేశ్వరరావు "సుందర కాండము"లోగల సౌందర్యమును గురించి ప్రసంగించారు- అమలాపురములో నొక ప్రాచ్య ఉన్నత పాఠశాలను స్థాపించుటకు పెద్దలందరు పూనుకొనవలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు- దీనిని శ్రీ దువ్వూరి వేంకట కృష్ణారావు బలపరిచారు- శ్రీ జిల్లెళ్ళ ఖానోజీ రామర్సు సమితి తరపున నొక గ్రంథాలయమును స్థాపింపవలయుననీ సాహిత్య విమర్శనములతో కూడుకొనిన నొక వార్షిక సంచికను ప్రచురింపవలయుననీ సలహానిచ్చారు- ఉన్నత ప్రాచ్య విద్యాపాఠశాలను స్థాపించుటను కూడా సమర్థించారు-

సారస్వత సప్తాహ మహోత్సవము వీణాగానముతో నారంభమై, వీణాగానమున కృతజ్ఞతాభివందనలతో ముగిసింది.

జవహర్ గ్రంథాలయ వార్షికోత్సవము

జడ్చర్ల, జన 11

శ్రీ సి. సోమసుందరం (మహబూబు నగర్ జిల్లా విద్యాశాఖాధికారి) అధ్యక్షతన జవహర్ గ్రంథాలయ వార్షికోత్సవము ఈనెల 4 వ తేదీన జరిగింది. శ్రీ కొత్త కేశవులు (పురపాలక సంఘాధ్యక్షులు) శ్రీ బి. జంగయ్య వారిని ఆహ్వానించారు- శ్రీ సి. వీరయ్యగుప్త [గ్రంథాలయ కార్యదర్శి] నివేదిక చదివి వినిపించిరి. శ్రీయుతులు పర్వత్ రాజ్, యం. రాజిరెడ్డి, జి. అంబురావు, బి. రంగారావు ఉపన్యసించిరి. శ్రీ టి- కృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలిపిరి. తరువాత తేనేటి విందు జరిగింది

.....

రేడియో చర్చల పోటీ

హైదరాబాద్, జన 10

ఈయేడు ఫిబ్రవరిలో జరిగే రేడియో వారోత్సవాల సందర్భంలో అంతర్ విశ్వవిద్యాలయ రేడియో చర్చల పోటీ జరుగుతుంది తెనుగు పోటీని హైదరాబాద్ కేంద్రం నిర్వహిస్తుంది.

విశ్వ విద్యాలయాల నుండి వచ్చిన జట్టుల మధ్య యీపోటీ జరుగుతుంది. ప్రతి జట్టులో 4 గురు, 5 గురు సభ్యులుంటారు. యిచ్చిన విషయాన్ని గురించి వారు రేడియో గోష్ఠి పద్ధతిపై ఆకర్షణీయంగా చర్చలు పాల్గొనవాలి. విశ్వ విద్యాలయాలు ఎన్ని భాషలలో నైనా పోటీ జట్టులను ఎన్నుకొని పంపవచ్చు. హిందీకి మాత్రం హిందీ మాతృభాషకాని విద్యార్థులనే పంపాలి. ప్రతి చర్చ 10 నిమిషాలు వుంటుంది. జట్టులోని విద్యార్థులను గురించి వైస్ ఛాన్సలర్, లేక రిజిస్ట్రారు సర్టిఫై చేయాలి.

ఇంగ్లీషు, హిందీలలో ఉత్తమంగా నిర్ణయించబడిన జట్టుకు రొటేటింగ్ షీల్డు యిస్తారు. యిదికాక బహుమతి నందిన ప్రతి జట్టుకూ రు. 100 ల విలువగల గ్రంథాలు కూడా ప్రాంతీయ భాషలన్నింటి గడువు15-1-59.

—....

అఖిలభారత తుపాకి కాల్పుల పోటీలు

హైదరాబాద్, జన 11

అఖిల భారత తుపాకి కాల్పుల (రైఫిల్-12 బోర్) పోటీలు ఆంధ్రప్రదేశ్ షికార్ క్లబ్ ఆధ్వర్యాన ఫిబ్రవరి 7 న జరుగుతాయి- భారత సర్వసేనాని జనరల్ కె- ఎస్- తిమ్మయ్య అధ్యక్షత వహించి బహుమతులు పంచుతారు-

అసిఫ్‌నగర్ రైఫిల్ రేంజిలో జరిగే యీ పోటీల్లో పాల్గొదలిచిన వారు బజార్‌ఘాట్ లోని కర్నల్ హామీదుల్లా బంగాలాలోగల షికార్ క్లబ్ కార్యదర్శితో సంప్రదించవచ్చు-

కొత్తగూడెంలో శ్రీ సచార్

కొత్తగూడెం, జన 10

రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన సచార్ నిన్న ఉదయం రెండుదినాల పర్యటనపై ఖమ్మం నుండి రైలులో కొత్తగూడెంచేరారు. జిల్లా కలెక్టర్ జేమ్స్, డి- ఎస్- పి- అబ్దుల్లాఖాన్, కాలరీ అధికారులు ఘనస్వాగతమిచ్చారు.

రైలుస్టేషన్ నుండి ఆయన కారులో 10 మైళ్ల దూరానగల నర్సపూర్ వెళ్ళి అక్కడ లంబాడాలతో అరగంటసేపు గడిపారు— గవర్నర్ గౌరవార్థం సంప్రదాయక నృత్యప్రదర్శనలు కావించిన లంబాడాల కాయనరు. 120 బహుమాన మిచ్చారు.

ప్రస్తుతం కొత్తగూడెంలో ఉన్న కేంద్ర విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ కూడా హాజరయ్యారు.

గవర్నర్ శ్రీ సచార్ తిరిగివస్తూ జూలూరు పవర్ డ్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టును సందర్శించారు.

శ్రీమతి లక్ష్మీమీనన్ కొత్తగూడెం బొగ్గుగనుల్ని, భద్రాచలం శ్రీ రామాలయాన్ని సందర్శించారు.

....---

వడంగి పారిశ్రామిక సహకార సంఘం

దుబ్బాక, జన 11

సిద్దిపేట తాలూకాకు చెందిన దుబ్బాక గ్రామములో ఎస్. ఇ. ఎస్. బ్లాకు పక్కమున యేర్పాటయిన వడంగి పారిశ్రామిక సహకార సంఘము ప్రారంభోత్సవము యీ నెల 1 వ తేదీన జరిగింది. పంచాయతీ బోర్డు సర్పంచు శ్రీ యస్. రాజయ్యచే సహకార పతాకారోహణము చేయబడినది. శ్రీ శంకర్ రావు (బి. డి. ఓ) చే ప్రారంభించబడి, పూజాపునస్కారాలు చేయబడినవి- తదనంతరం శ్రీ యస్. రాజయ్య అధ్యక్షతన సమావేశము జరిగినది. ఇందు శ్రీ టి. బాలరాజు (చే- స- సంఘం కార్యదర్శి) శ్రీ భూపతి రెడ్డి శ్రీ ముచుకుందం శ్రీ శంకర్ రావు ప్రసంగించారు. అధ్యక్షోపన్యాసానంతరము వడ్రంగం పని ప్రారంభించి, కార్యదర్శి శ్రీ యస్. దుబ్బరాజం ధన్య వాదాల సమర్పణతో అల్పాహార విందుతో కార్యక్రమము సమాప్తమైనది.

దుబ్బాక జాతీయ విస్తరణ సేవా కేంద్రము పక్కమున 'రవీంద్ర కుమ్మరి పారిశ్రామిక సహకార సంఘము' రిజిస్టర్ చేయబడినది. బ్లాక్ స్మిత్ సంఘము పెదగుండవెల్లిలో మ్యాచ్ సొసయిటీ దుబ్బాకలో, సోప్ సొసాయిటీ లచ్చపేటలో యేర్పాటయినవి.

యాదగిరి గుట్టలో మార్చిలో ఎగ్జిబిషన్

నల్గొండ, జన 11

యాదగిరి నృసింహస్వామి ఉత్సవాల సందర్భంగా వచ్చే దాదాపు లక్షమంది యాత్రికులకు సౌకర్యప్రదమూ విజ్ఞాన దాయకముగా ఉండేందుకు నల్గొండ ఎగ్జిబిషన్ కమిటీ వారు భారీ యెత్తున వ్యవసాయ పారిశ్రామిక ప్రదర్శనాన్ని మార్చి 5 నుండి 25 వరకు నిర్వహించడానికి పూనుకుంటున్నారు—

ఎ క్లాస్ స్టాల్‌కు రు- 60, బి క్లాస్ స్టాలుకు రు— 80 వసూలు చేయాలనీ ఫిబ్రవరి 20 నాటికి స్టాల్సు కొరకు దరఖాస్తులు చేరిపోవాలనీకూడా ఎగ్జిబిషన్ కమిటీ నిర్ణయించింది.

.....

గ్రామపంచాయతి నూతన భవన ప్రారంభోత్సవం

శ్రీరంగాపురం, జన 11

మహబూబునగరం జిల్లా కలెక్టరు శ్రీ బి. వెంకటరత్నం నాయుడు శ్రీరంగాపురం గ్రామపంచాయతీ నూతన భవనానికి 6వ తేదీనాడు ప్రారంభోత్సవం జరిపారు. రు 3400 వెచ్చించి యీ భవనం నిర్మించబడింది. గ్రామపంచాయతీ అధ్యక్షులు శ్రీ పి. నారాయణ పురపాలక సంఘ త్రైవార్షిక నివేదిక సమర్పిస్తూ ప్రభుత్వోద్యోగులు ప్రజలు సంపూర్ణముగా సహకరించినచే స్థానిక పాలన సౌలభ్యంగా జరుగుట కవకాశ మున్నదని విజ్ఞప్తి చేశారు.

శ్రీరంగాపురం గ్రామపంచాయతీ మూడు సంవత్సరములలో కొద్దిపాటి ఆదాయముతో 11 ఫర్లాంగుల పొడుగున రోడ్డు మరమ్మతు చేసింది. గ్రామములో 27 దీపాలు వెలిగించుచున్నది. ఒక రేడియో ఏర్పాటైంది. రు 600 విలువగల నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు కొన్నది.

శ్రీరంగాపురం గ్రామపంచాయతి రాబడి చాల తక్కువైనా ఉన్నదానిలోనే ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వర్తిస్తూ పంచాయతీ కార్యాలయ భవనము చక్కగా కట్టుకొన్నారనీ ఇలాగే ప్రతి గ్రామపంచాయతి ఆదర్శప్రాయంగా పనిచేసిన అనతికాలములో పల్లెల పరిస్థితులు చక్కబడగలవనీ శ్రీ వెంకట రత్నం నాయుడు ఉద్బోధించారు.

టాగూరు జయంతి

స్మారక సంపుటికై భారతీయ వ్యాసరచయితల జాబితా సిద్ధం

న్యూఢిల్లీ, జన 11

రవీంద్రనాథ్ టాగూర్ శత జయంత్యుత్సవాల సందర్భంలో 1961 లో ఆంగ్లంలో ప్రచురణయ్యే స్మారక సంపుటిలో వ్యాసాలు వ్రాసే భారతీయ రచయితల జాబితాను సాహిత్య అకాడమీ సలహా సంఘం ఇటీవల కలకత్తాలో సమావేశమై ఖరారు పర్చింది. ఈ సమావేశానికి శ్రీ అమర్ హోమ్ అధ్యక్షత వహించారు. ఈ సంపుటికి పరిచయాన్నిగాని, పీఠికనుగాని వ్రాయమని ప్రధాన మంత్రిని కోరడానికి యీ సంఘం నిర్ణయించింది- "టాగూర్ మానవవాదాన్ని" గురించి వ్యాసాన్ని వ్రాయమని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌నూ, "టాగూరు సాంఘిక రాజకీయ సిద్ధాంతాల"ను గురించి వ్యాసం వ్రాయమని కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసరు హుమాయూన్ కబీర్‌ను కోరడానికి కూడా నిర్ణయించారు-

టాగూరు జీవితానికీ, కృతులకూ సంబంధించిన వివిధ విషయాలను గురించి ప్రముఖ రచయితలు వ్యాసాలు వ్రాస్తారు- టాగూరుకు అభిమాన పాత్రమైన భారతీయ సాంస్కృతిక విషయాలను గురించి కూడా కొన్ని వ్యాసాలు ఉంటాయి-

ఈ సంపుటి క్రౌన్ సైజులో 600 పుటలకు మించకుండా వుండాలనీ, 5,000 ప్రతులను ప్రచురించాలనీ యీ సంఘం నిర్ణయించింది- ఈసంపుటిలోవుపయోగించేభాషాశైలిని గురించీ పైపుమగురించీనిర్ణయాలు చేయడానికి వీలైనంతవరకూ దేశీయ పరిశోధకులనే పిలిపించేందుకూ నేషనల్ లైబ్రరీకి చెందిన శ్రీ వి-ఎస్- కేశవన్ అధ్యక్షత క్రింద ఎనిమిది మంది సభ్యులుగల ఒక ఉప సంఘాన్ని నెలకొల్పారు.

బెరుబారి సమీపంగా పాక్ దళాల కేంద్రీకరణ

కలకత్తా, జన 11

తూర్పు పాకిస్తాన్ తుపాకి దళాలు జల్పాయిగురీ ప్రాంతంలో బెరుబారీ యూనియన్ సమీపంగా కేంద్రీకరింపబడుతున్నట్లు యిక్కడికి వార్తలు చేరాయి- పశ్చిమబెంగాల్ సాయుధ దళాలను కొత్తగా ఆ ప్రాంతం రక్షణకు పంపించారు.

నెహ్రూ-నూన్ ఒప్పందం ప్రకారము బెరుబారీయూనియన్‌లోకొంత భాగం భారతదేశానికి రావలసిఉంది.

.....

శ్రీ సాధు సుబ్రహ్మణ్యం షష్టిపూర్తి మహోత్సవము

అనంతాశ్రమం, జన 11

శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యం ఆంధ్రదేశములో ప్రఖ్యాతికన్నవారు. వారికి 1959 సం, నవంబరు కార్తిక సోమవారము నాటితో 60 సంవత్సరములు పూర్తియగును. వారు 1920 వ సంవత్సరమునుండి ఇప్పటి వఱకు దేశసేవలో అనాసక్తితో నిరంతర కృషిచేయుచున్న సంగతి లోకవిదితమే- దండి సత్యాగ్రహములో ఆంధ్రులకు ఏకైక ప్రతినిధిగా నుండి పోరాడిన ప్రథమ సత్యాగ్రహయోధుడు, ఆశ్రమ నిర్మాత, గాంధీజీ ప్రియ శిష్యుడు వినోబాజీ సహచరుడు, ఆంధ్ర రాష్ట్ర ప్రథమ భూదానోద్యమ సంచాలకు డాయన- గాంధీ తత్వవేత్త, "దరిద్ర నారాయణ"సేవా వ్రతుడు, సంపాదకుడు, గ్రంథకర్త, వక్త, సేవకుడు, సైనికుడైన శ్రీ సాధు సుబ్రహ్మణ్యం షష్టిపూర్తి మహోత్సవము జరిపి సన్మానించుట ఆంధ్రుల విధ్యుక్త ధర్మమని ఆంధ్రప్రదేశ్ నిర్మాణ కార్యకర్తల సంఘం కార్యదర్శి శ్రీ వి- వీరబ్రహ్మం ఒక ప్రకటన చేస్తున్నారు.

.....

ప్రభుత్వ కార్యాలయాలకు 15వ తేదీ సెలవు

హైదరాబాద్, జన 11

రాష్ట్ర ప్రభుత్వం 14 వ తేదీ సంక్రాంతి నాడేకాక మరునాడు కనుముపండుగకు 15 వ తేదీకూడా సెలవు ప్రకటించింది. ఈసెలవుకు బదులుగా పెనాల్టిమేట్ శనివారం 21 వ తేదీనాడు ప్రభుత్వ కార్యాలయాలు పనిచేస్తాయి.

హైదరాబాద్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం [1951] ప్రకారం సంక్రాంతి నాడు 14వ తేదీన ఉద్యోగులందరకూ జీతంతో సెలవు ఇవ్వాలని కూడా ప్రభుత్వం ప్రకటించింది.

భారతదేశ నేషనల్ మ్యూజియం

కళాఖండాల కొనుగోలు సంఘంవారు తమ సమావేశాలను యీ నెల 12,13 తేదీల్లో కూడా జరుపుతారు- సమావేశాలు పబ్లిక్ గార్డెన్స్ లోని అజంతా పావిలియన్‌లో జరుపుతున్నారు-

గౌతమీఖనికి గవర్నర్ సచార్ ప్రారంభోత్సవం

60 సంవత్సరాలు పనికివచ్చే కొత్తబొగ్గు పొర

కొత్తగూడెం, జన 11

సింగరేణి బొగ్గుగనుల్లో కొత్తగని గౌతమీఖనికి (10వ గని) నిన్న రాత్రి గవర్నర్ శ్రీ భీమసేన సచార్ ప్రారంభోత్సవం జరిపారు.

ఈ గని ప్రత్యేకానికి అనుకూలముగా మార్చబడినప్పుడు యీ ప్రాంతంలోని భూగర్భపు బొగ్గుపొరల్ని అధికంగా త్రవ్వేందుకు వీలు ఏర్పడగలదు. ఇక్కడి పొరలు 70 అడుగుల మందాన బహుశా 60 మిలియన్ టన్నులవరకూ లభించగల బొగ్గుతో 60 సంవత్సరాల దాకా తరుగకుండా ఉండగలదని తెలుస్తున్నది.

ఈ గని నుండి బొగ్గుతీయడానికి మరో పేడారి పట్టగలదు.

శ్రీ సచార్ పాఠతో మన్నుత్రవ్వి ఎత్తిపోస్తూ కార్మికులు భూగర్భంలోని సహజ సంపత్తుల్ని వెలికి తేవడానికి కష్టించాల్సిన ఆవశ్యకతను గూర్చి ఉద్బోధించారు. ఇప్పటివరకూ బొగ్గు ఉత్పత్తి టార్గెట్ల సాధనవల్ల ఆయన అభినందనలు తెలిపారు.

1958లో సింగరేణి బొగ్గుఉత్పత్తి టార్గెట్ సంఖ్య 20 లక్షల టన్నులను చేరుకొంది, అంతేకాక మరో 1.8 లక్షల టన్నులు అధికమైంది కూడా-

---

సామ్రాజ్య వాదానికి దివాలా రోజులు

ఘానా ప్రధాని ఉద్ఘాటన

కైరో, జన 11

వచ్చే యేడాది ఘానా రిపబ్లిక్ గా రూపొంద గలదన్న విశ్వాసాన్ని ప్రధాని క్వమే నక్రుమా ప్రకటించినట్లు కైరో వ్రతిక అల్ అహ్రాం ప్రకటించింది.

క్వమే నక్రుమా భారతదేశంనుండి ఇక్కడికి వచ్చి ప్రెసిడెంట్ నాసర్‌తో సమాలోచనలు ప్రారంభించారు.

క్వమేనక్రుమా విలేఖరులతో మాట్లాడుతూ ఆఫ్రికా, అరబ్ జాతీయతలు ఒకేకుదుటికి చెందినవన్నారు. ఆఫ్రికాలో గొప్ప రాజకీయ చైతన్యం కట్టలు త్రెంచుకున్నదనీ శృంఖలాలు విడివడుతున్నాయనీసామ్రాజ్యవాద తత్వం ఇక దివాలా తీయకతప్పదనీ క్వమేనక్రుమా ఉద్ఘాటించారు.

...—

హరిజనాభ్యుదయ కార్యక్రమాలుఎంత మాత్రం ఆగవు

కేంద్రమంత్రి శ్రీ దాతార్ అభయం

కంకిపాడు, జనవరి 10

కేంద్ర ప్రభుత్వ దేశీయాంగ శాఖామాత్యులు శ్రీ బి. ఎన్. దాతార్ బందరులో తమ కార్యక్రమాన్ని ముగించుకొని విజయవాడ వెళ్లుతూ ఆంధ్ర ప్రదేశ్ హరిజన సేవక సంఘ ఆహ్వానంపై కంకిపాడులో ఆగారు. సంఘ కార్యదర్శి శ్రీ ఉటుకూరి నరసింహారావు ఎంతోమంది హరిజనులూ మంత్రివర్యులకు స్వాగతం చెప్పారు.

మంత్రివర్యులుప్రసంగిస్తూ ప్రస్తుతం మనదేశంలో కొనసాగించ బడుచున్న హరిజనాభ్యుదయ కార్యక్రమాలు ఎంతమాత్రం ఆగవనీ ఈ కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగించటానికి ప్రజలు తమ సంపూర్ణ సహకారాలను అందజేయాలనీ కోరారు.

గోలకొండ పాఠకులకు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్స్, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు
ఫోన్ 4412.
హైదరాబాదు, జనవరి 10
120 పేర్లు, వల్లా ఒక్కంటికి

బొడ్డుబియ్యం	48-8-0	49-8-0
నెంబర్లు కొ॥	52-0-0	59-8-0
సాంబర్లు పా॥	68-0-0	68-0-0
కొత్తసాంబార్లు	53-0-0	54-0-0
మూకలు	80-0-0	88-0-0
వరంగల్ పాంపా	67-0-0	71-8-0
కందులుపెద్దవి కొ॥	64-0-0	65-4-0
కందులుచిన్నవి కొ॥	60-0-0	61-12-0
మినుములు	51-0-0	54-8-0
సెనగలు కొ॥	70-0-0	70-8-0
తెల్లం	38-0-0	40-0-0
పెసర్లు కొ॥	52-0-0	62-0-0
తెల్లజొన్నలు	37-0-0	41-8-0
పచ్చజొన్నలు	30-0-0	33-0-0
మిరపకాయలు	115-0-0	175-0-0
పసుపు	56-0-0	61-0-0
వుల్లిగడ్డ కొ॥	18-0-0	28-0-0
చింతపండు కొ॥	68-0-0	78-0-0
నల్లవుప్పులపు	29-0-0	30-0-0
తెల్లనువ్వులు	85-0-0	100-0-0
పద్దలు	38-0-0	40-0-0
పెద్ద కందిపప్పు	88-0-0	94-0-0
చిన్న కందిపప్పు	87-0-0	88-0-0
పెసరపప్పు		88-0-0
పెసరపప్పు	85-0-0	88-0-0
మినుపప్పు		70-0-0
లంకపిండి	74-0-0	75-0-0
ఆముదాలు		68-0-0
ఇలాయితికాయ చి॥	50-0-0	52-0-0
యెర్రనువ్వులు	91-0-0	92-0-0
యెర్రబొబ్బర్లు		51-0-0

12 పేర్ల మణుగు

అల్లం	4-0-0	4-8-0
యెల్లిగడ్డ	15-0-0	18-8-0
పల్కుమావె		15-2-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

సివిల్ సర్జన్
ఉస్మానియాఆసుపత్రి
డాక్టర్ జి. పి. రామయ్య
(ఎం. బి. ఎఫ్. ఆర్. సి. ఎస్) లండన్ గారిట్లు వ్రాయుచున్నారు. ఇది వ్రాయుటకు చాల సంతోషముగాఉన్నది. డాక్టర్ లుఖ్మాన్ గారు తన షోరూం "జనతా ఆప్టిక్స్" నిజాంపాహిరోడులో గలది అందమై అన్ని సదుపాయముల విలువగల వస్తుసామగ్రిగలిగి మఖదాయకముగా నున్నది. డాక్టర్ గారు మంచిగా అనుభవముగల ప్రవీణులు. నేను వీరివద్ద నా స్నేహితుని కంటిఅద్దములకొరకై చాలాసేపు ఉంటిని. వీరు తమ వద్దకివచ్చు కంటిజబ్బుల వారి పరీక్షలో నిమగ్నులై గంటలకొలది తన సౌఖ్యమును గూడ చూడరు. ప్రతి విషయములో తానే స్వయముగా దయతో ఓపికతో రోగులు పరీక్షించటము పొగడదగినది. ఇదే కారణాన వీరికి ఇంత ఖ్యాతి గలిగినది.
సం॥ డాక్టర్ జి. పి. రామయ్య
(సివిల్ సర్జన్ ఆసుపత్రి)

మీదృష్టిని కాపాడుకోండి
మా ప్రఖ్యాతి వహించిన
సుర్మా అద్దముల ఉపయోగించండి.

లభించుచోటు:-
దాయమంజి పద్మశ్రీ సుర్మావాల
(నూరు సంవత్సరముల క్రితము బుధిమాయచే స్థాపించబడినది)
78, సామ్యుల్ వీధి. డోంగ్రిపాలగల్లి, బొంబాయి- 9.
మా రిజిస్టర్డు మార్కు మరియు లేబుల్ పై పేరును జాగ్రతగా పరీక్షించి తీసుకోండి.
నకిలీలు గలవు జాగ్రత.
పై అడ్రసునందు సోమవారములు మరియు గురువారములు ఉ॥ 10-0 గం॥ నుండి 11-0 గం॥ వరకు అనుభవజ్ఞులైన కంటి నిపుణులచే ఉచితముగా పరీక్షించబడును, విదేశీ ఆర్డర్లు వెంటనే పంపబడును.
గూడ్స్, వి. పి. పి, ద్వారా సప్లయి చేయబడును.
వివిధ రకముల కంటి జబ్బులకు సుర్మాన్ తులము 1 కి రు. 1 -నుండి రు. 100 లోపు కలిగి యున్నాము.
కోరినచో వివరముల జాబితా పంపగలము.
(Saba)